
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21, మార్చి 2025 | 16 పేజీలు


## కోటి రూపాయల పైనే అధికారుల చేతివాటం



2లో.. జగిత్యాల ఆర్టీఓ ఆఫీసులో ఐటీ అధికారుల సోదాలు

## గ్రేటర్ కరీంనగర్‌గా

# మారనుందా!




కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: ఒకనాటి గ్రామపంచాయతీ అంచెలంచెలుగా ఎదిగి మున్సిపల్ కార్పొరేషన్‌గా కరీంనగర్ విస్తరించింది.. నిజాం పాలనలో ఎల్గందల్‌కు చెందిన ఖిలాదార్ సయ్యద్ కరీముద్దీన్ పేరు మీదుగా కరీంనగర్ పేరు వచ్చింది. ఖిలాదార్ 5 కి.మీ దూరంలో ఎల్గందల్ కోట సమీపంలో ఉన్న ఒక గ్రామాన్ని స్థాపించి, దానికి ఖికరీంనగర్ఖి అని పేరు పెట్టాడని పూర్వీకులు చెప్తుంటారు.. ఎల్గందల్ ఒకప్పుడు చాళుక్యుల రాజధానిగా ఉండేది. ఆ తర్వాత నిజం పరిపాలన కొనసాగింది..నిజాం పరిపాలనలో ఎల్గందల్ ప్రధాన కార్యాలయంతో జిల్లాగా మారింది.1905లో జిల్లా ప్రధాన కార్యాలయం ఎల్గందల్ నుంచి కరీంనగర్‌కు మార్చబడింది.అప్పుడు జిల్లాకు కరీంనగర్ అని కూడా పేరు మార్చారు.



2లో..

## విలీన గ్రామాలతో కొత్తగా 6 డివిజన్లు

## ప్రతి 5వేల ఓటర్లకు డివిజన్



### చత్తీస్‌ఘడ్‌లో..

## దద్దరిల్లిన దండకారణ్యం..

- తుటాలు కక్కిన తుపాకులు..
- రక్తవనంగా మారిన పచ్చని చెట్లు..
- రెండు వేరువేరు ఎన్‌కౌంటర్‌లలో 30మంది నక్సల్స్..
- ఒక కానిస్టేబుల్ మృతి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: భారత ప్రభుత్వం దక్షణ భారతంలోని రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ ఉన్నతాధికారులతో పలుమార్లు జరిపిన చర్చల్లో మావోయిస్టుల ఎరివేత అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆధేశాలను ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తూచతప్పకుండా పాటిస్తున్నాయనడానికి కొద్ది రోజుల వ్యవధిలోనే అపరేషన్ కగార్‌లో భాగంగా గురువారం ఉదయం చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజపూర్ దంతెవాడ, కాంకేర్, గడ్చిరోలి దండకారణ్యంలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ..



2లో..

## పకడ్బందీగా పది పరీక్షలు



- ఈనెల 21 నుండి ఏప్రిల్ 4 వరకు
- జిల్లాలో 67 పరీక్షా కేంద్రాలు
- 67 సిసి కెమెరాలు ఏర్పాటు
- పరీక్షలు రాసే విద్యార్థులు11855 మంది
- 67 మంది సీయస్ లు
- 68 మంది డిపార్ట్మెంట్ అధికారులు
- 20 మంది సీ కష్టో డియాన్స్
- 4 ఫ్లయింగ్ స్కాడ్ టీములు
- 30 నిమిషాల ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి రావాలి

2లో..

### ఎంఐఎం

## జిల్లా అధ్యక్షుని కోసం వేట

### అరెస్టు కోసం వచ్చిన కర్ణాటక పోలీసులు

కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు గులాం అహ్మద్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. గురువారం కర్ణాటక నుంచి వచ్చిన పోలీసులు అహ్మద్ ను అరెస్టు చేసేందుకు రాగ పరారైనట్లు సమాచారం. కర్ణాటక రాష్ట్రం లో నమోదయిన కేసులో అహ్మద్ పై అరెస్టు వారెంట్ జారీ అయ్యింది.

2లో..

# గ్రేటర్ కరీంనగర్‌గా మారనుందా..!

మొదటి పేజీ తరువాయి..

తెలంగాణ ప్రాంతంలోని ముఖ్యమైన పట్టణాల్లో కరీంనగర్ కూడా ఒకటి. రాంనగర్, రాంపూర్ గ్రామపంచాయతీలు 1987లో మున్సిపాలిటీలో విలీనం అయ్యాయి.. 2005లో కరీంనగర్ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ హోదాకు అప్‌గ్రేడ్ చేయబడింది..

**గ్రేటర్ కరీంనగర్ గా మారనుందా:**

విస్తరిస్తున్న జనాభా..విలీన గ్రామాలతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కొత్తగా పెరిగిన 6 డివిజన్లు..ప్రస్తుతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పాత 60 డివిజన్లు,కొత్తగా ఏర్పాటైన 6 డివిజన్లతో కలిపి మొత్తం 66 డివిజన్లతో కొనసాగనుంది..5000వేల ఓటర్లతో ఒక్కో డివిజన్ ను ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం కోసం మున్సిపల్ అధికారులు పంపించినట్లు సమాచారం..

అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 20 ఏళ్ల క్రితం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్ గా మారిన కరీంనగర్ నగర పాలక సంస్థ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో అడుగు ముందుకు వేయనున్నట్లు స్పష్టం అవుతోంది. మున్సిపల్ కార్పొరేషన్ ను గ్రేటర్ కరీంనగర్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం..

**కొత్తపల్లి మున్సిపాలిటీ, ఆరు గ్రామాలు విలీనం:**

నాలుగున్నర ఏళ్ల క్రితమే కొత్తపల్లి మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. తాజాగా గ్రేటర్ కరీంనగర్ ప్రక్రియలో భాగంగా కొత్తపల్లి మున్సిపాలిటీని కూడా విలీనం చేశారు. కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని చింతకుంట, లక్ష్మీపూర్, మల్కాపూర్ గ్రామాలు అదేవిధంగా కరీంనగర్ రూరల్ పరిధిలోని బొమ్మకల్, దుర్శేడు, గోపాల్ పూర్ గ్రామాలను కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేస్తూ గతంలో ఉత్తర్వులు జారీచేసిన విషయం విధితమే. రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం లభిస్తే, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ గా కరీంనగర్ మారడం ఖాయమనే అభిప్రాయం బలంగా వినిపిస్తుంది.

**నగరంలో పెరుగుతున్న జనాభా:**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 6లక్షల పైచిలుకు పైగా జనాభా ఉండగా, అందులో సుమారు 3లక్షల పైచిలుకు పైగా ఓటర్లు ఉన్నట్లు జిల్లా అధికారుల గణాంకాలు చెబుతున్నాయి..కరీంనగర్ పట్టణానికి రోజుకి సగటున 1000 మంది ఉపాధి కోసం వస్తుండగా,నివాసం కోసం 2 కుటుంబాలు వస్తున్నట్లు తెలుస్తోంది..కరీంనగర్ గ్రామపంచాయితీ ఉన్నపుడు జనాభా సుమారు 20వేల పైచిలుకు పైగా ఉండేది..అది క్రమేపీ పెరుగుతూ వచ్చింది..వలసలు పెరుగుతున్నాయి కానీ పెరుగుతున్న జనాభా ఆధారంగా వసతులు కల్పించడంలో అధికారుల విఫలం అవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

2018లో కరీంనగర్ చుట్టూ పక్కల ఉన్న అలుగునూర్, సదాశివపల్లి, పద్మనగర్, రేకుర్తి, సీతారాంపూర్, ఆరేపల్లి, తీగలగుట్టపల్లి, వల్లంపహాడ్ మొత్తం ఎనిమిది గ్రామ పంచాయతీలను విలీనం చేయడం ద్వారా డివిజన్‌ల సంఖ్యను 50 నుంచి 60కి పెంచారు.అక్కడ గడిచిన 7 ఏళ్లలో చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి ఏం జరగలేదని ప్రజలు చెబుతున్నారు.అయితే ప్రస్తుతం కరీంనగర్ నగర పాలక సంస్థలో మరో ఆరు గ్రామాలతో పాటు కొత్తపల్లి మున్సిపాలిటీ విలీనం అయ్యాయి..మరి విలీనం మాట అటుంచితే ఏ మేరకు అభివృద్ధి జరుగుతుందనే చర్చ కొనసాగుతోంది...

# ఎంఐఎం జిల్లా అధ్యక్షుని కోసం వేట

మొదటి పేజీ తరువాయి..

కోర్టుకు హాజరు కాకపోవడంతో వారెంట్ జారీ అయింది. ఆ కేసులో నిందితునిగా ఉన్న అహ్మద్ ను అక్కడి పోలీసులు అరెస్టు చేసేందుకు వచ్చినట్లు తెలుస్తోంది..అయితే స్థానిక పోలీస్ లకు సమాచారం లేకుండా రావడంతో విషయం వెలుగులోకి రాలేదు.ఇదిలా వుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే నిందితున్ని తప్పిస్తారని ముందస్తు సమాచారం ఇచ్చే అవకాశం ఉందని భావించి రహస్యంగా వుంచినట్లు తెలిసింది.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుని కదలికలు గుర్తించి అరెస్టు చేసేందుకు వచ్చిన పోలీసులకు అహ్మద్ చిక్కకపోవడంతో నిరాశే ఎదురయ్యింది. చెక్ బౌన్స్ కేసు లో వారెంట్ జారీ కావడంతోనే అరెస్టు చేసేందుకు వచ్చినట్లు పోలీస్ లు తెలిపారు.

## కోటి రూపాయల పైనే అధికారులు చేతివాటం

రైల్వే భూనిర్వాసి తులను మోసం చేసిన అధికారులు

2006లో రైల్వే లైన్ కు భూములు కోల్పోయిన రైతులు

అధిక నష్టపరిహారానికై రైతులు కోర్టులో కేసు

2019 లో వడ్డీతో చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు

కొందరు రైతులకు అందని డబ్బులు

అవకా తవకాలు జరగాలని ఐటీ అధికారులు సోదాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

రైల్వే లైన్ లో భూమి కోల్పోయిన రైతులకు డబ్బుల పంపిణీలో కోటి రూపాయల పైనే అవకతవకలు జరిగాయని రైతుల ఫిర్యాదుల మేరకు ఐటి అధికారులు జగిత్యాల ఆర్డీవో కార్యా లలో గురువారం రికార్డులు తనిఖీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లాలో 2006 సంవత్సరంలో రైల్వే లైన్ భూసేకరణ సంబంధించి 100 మంది పైనే రైతులు భూములు కోల్పోగా ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం తక్కువగా ఇస్తామనడంతో రైతులు దానికి అంగీకరించక ఎక్కువగా నష్టపరిహారం కావాలని సుప్రీంకోర్టులో కేసు వేశారు. దీంతో 2019లో సుప్రీంకోర్టు రైతులకు వడ్డీతో సహ నష్టపరిహారం చెల్లించాలని తీర్పునిచ్చింది. కాగా ఈ డబ్బు రైతుల అకౌంట్లో ప్రభుత్వం వేయగా పాన్‌కార్డు ఉన్న రైతులకు టిడీఎస్ డబ్బులు కటుకాకుండానే రైతుల అకౌంట్ నుండి కొందరు తీసుకోగా మరి కొంత మందికి పాన్ కార్డు లేకపోవడంతో టిడిఎస్ డబ్బులు కట్ కటుకాగా ఆడబ్బులను ఆర్డిఓ కార్యాలయ అధికారులు కోటి. రూపాయల పై నుండి అవకతవకలకు పాల్పడి రైతులకు ఇవ్వలేదు.కాగా రైల్వే లైన్ సంబంధించి నష్టపోయిన రైతుల డబ్బులు కొందరు అధికారులు అవకా తవకలు చేసి లబ్ధి పొందిన సమాచారం మేరకు కేంద్రీ ఇన్కంటాక్స్ అధికారులు జగిత్యాల చేరుకొని ఆర్డిఓ కార్యాలయం లోని రికార్డులన్నీ తనిఖీలు చేశారు. అధికారుల వాంగు మూలం తీసుకు న్నారు. రికార్డు ప్రతులను వారి వెంట తీసుకెళ్లారు. పూర్తివివరాలు తెలియాల్సి ఉంది.



# పకడ్బందీగా పది పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు అన్ని సిద్ధం చేశారు. జగిత్యాల జిల్లాలో 67 పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 11, 855 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేయగా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు 67 మంది సిఎస్ లు, 68 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు,, 20 మంది సి కస్టోడియన్స్ను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల ప్రాంతంలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ షాపులు మిషన్లు ఉండరాదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ విధించడంతోపాటు ఆయా ప్రాంతాలలో ఎవరు గుంపులుగా ఉండవద్దని ఆదేశించారు. 876 మంది ఇన్విజిలేటర్ల ను నియమించారు. 67 మెడికల్ టీంలు ఏర్పాటు చేయగా ప్రతి సెంటర్లో మెడికల్ టీం ను ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసే విద్యార్థులు సెల్ ఫోన్ స్మార్ట్ వాచ్ లు ఇలాంటి అనుమతులు లేవు పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

పరీక్షలు ఈనెల 21 నుండి ఏప్రిల్ 4వ తారీఖు వరకు, సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరగనున్నాయి. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మంచినీరు మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

**విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి..**

**పరీక్ష కేంద్రానికి 30 నిమిషాల ముందే రావాలి.**

**కె.రాము : జిల్లా విద్యాధికారి జగిత్యాల జిల్లా .**



జిల్లాలో ఈనెల 21 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. జిల్లాలో పరీక్షలు నిర్వహణకుసిబ్బంది నియమించడంతోపాటు వారికి అన్ని విధాల సమావేశాలు,సలహాలు సూచనలు అందజేయడంతో పాటు పరీక్ష కేంద్రాలలో సీసీటీవీలో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురికా వద్దని పరీక్షలు రాసే సమయంలో ప్రతి ప్రశ్నకు జవాబులు రాయాలని పరీక్ష చివరి సమయం వరకు కేంద్రాల్లో ఉండి మొత్తం ప్రశ్నలు రాయాలని పేర్కొన్నారు, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని మెడికల్ టీములు ఏర్పాటు చేశామని పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఏర్పాటు చేశామని , విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉన్నత మార్కులు సాధించాలని పేర్కొన్నారు.

# చత్తీస్‌ఘడ్‌లో.. దద్దరిల్లిన దండకారణ్యం..

మొదటి పేజీ తరువాయి..

ఆంధ్ర అటవి ప్రాంతంలో భద్రత బలగాలకు, మావోయిస్టులకు హోరాహోరీగా జరిగిన రెండు వేరువేరు ఎదురుకాల్పుల్లో 30మంది మావోయిస్టులతో పాటు ఒక పోలీస్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన యావత్తు దక్షిణ భారతవానిని ఉలిక్కి పడేలా చేసింది. ఈ సంవత్సరంలో కొద్ది రోజులుగా దండకారణ్యంలో ప్రశాంతత చేరుకుంటున్న తరుణంలో మూగబోయిన దండకారణ ్యంలో తుపాకులు ఒక్కసారిగా తూటాలను కక్కాయి. దీనితో పచ్చటి అభయారణ్యం రక్తపు యేర్లతో చెట్ల ఆకులు ఎరుపెక్కి పోయాయి. బీజాపూర్, దంతెవాడ సరిహద్దుల్లో మావోయిస్టు బలగాలు సంచరిస్తున్నాయన్న పక్కా సమాచారంతో పోలీసు పార్టీ భద్రత బలగాలు డిఆర్జీ, ఎస్‌టిఎఫ్, బస్తర్ ఫైటర్స్, స్పెషల్ పార్టీ భద్రత బలగాలు బుధవారం సాయంత్రం నుండే, ఆంధ్ర అటవి ప్రాంతాన్ని చుట్టు ముట్టినట్లు ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. గురువారం ఉదయం 6గంటల సమయంలో భద్రత బలగాలు కుంబింగ్ నిర్వహిస్తుండగా, 7గంటల సమయంలో తారాసపడిన మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులు జరపడంతో, అప్రమత్తమైన పోలీస్ బలగాలు రెండు గంటల పాటు హోరాహోరి కాల్పులు జరిపిన సంఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందగా, స్పెషల్ పార్టీకి చెందిన కానిస్టేబుల్ రాజు ఎదురుకాల్పుల్లో మృతి చెందినట్లు బస్తర్ పోలీస్ ఉన్నతాధికారులు విలేకరులకు వెల్లడించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కాంకేర్ గఢ్చిరోలి దండకారణ్యం మధ్యలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. మావోయిస్టులు మృతి చెందిన సంఘటన స్థలాలలో పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు, పార్టీ సాహిత్య కరపత్రాలు భారీ మొత్తంలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ 2025 జనవరి నుండి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో పలుమార్లు అడపదడప ఎదురుకాల్పులు జరిగినట్లు సంఘటనలో మావోయిస్టులు ఇంత పెద్ద మొత్తంలో చనిపోలేదు. ఒక్కసారిగా గురువారం జరిగిన సంఘటన పోలీస్ యంత్రాంగంతో పాటు పాలక ప్రభుత్వాలను ఆలోచనలో పడేసాయి. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని పలు జిల్లాల పరిధిలో ఉన్న దండకారణ్యంలో మావోయిస్టుల సంఖ్య ఇటు ఎన్‌కౌంటర్‌లతో, అటు లొంగుబాట్లతో ఇప్పటికే తగ్గిపోయిందని, దండకారణ్యాన్ని జల్లెడ పట్టేయడం జరిగిందని, కొన్ని మావోయిస్టు దళాలు వేసవి కాలం ఆకులు రాల్చే కరువు కాలం కావడంతో సేఫ్టీ జోన్ ప్రాంతాలకు తరలిపోయినట్లు ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొన్నాయి. దీనితో గత 15రోజులుగా బీజాపూర్, దంతెవాడ దండకారణ్య ప్రాంతాలలో మావోయిస్టులు నిర్మించిన అమరవీరుల స్థూపాలను భద్రత బలగాలు జెసిబిల సహకారంతో ఇప్పటికే పదుల సంఖ్యలో కూల్చివేసారు. ఇలాంటి తరుణంలో ఒక్కసారిగా గంగులూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంధ్ర అటవి ప్రాంతంలో ఇంత పెద్ద సంఖ్యలో ప్లాటూన్ బలగాలు పోలీసుల కంటపడడం అధికార యంత్రాగాన్ని సమాలోచనలు పడేసింది. దండకారణ్యం నుండి మావోయిస్టు బలగాలు మైదాన ప్రాంతాలకు తరలిపోతున్నయన్న ఇంటిలిజెన్స్ నిఘా వ్యవస్థల సమాచారం పాలక ప్రభుత్వాలను ఆలోచనలో పడేసింది. గురువారం పొద్దుపోయేదక, అడపదడప ఎదురుకాల్పులు జరిగాయని విశ్వసనీయ సమాచారం. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల మార్చరీలకు తరలించి, మాజీ మావోయిస్టుల సహకారంతో, ఆదివాసీ ప్రజల సహకారంతో మృతి చెందిన వారిని గుర్తించే పనిలో పోలీసు అధికారులు నిమగ్నమైనట్లు తెలుస్తుంది.

**2026 మార్చి 31నాటికి.. నక్సల్స్ రహిత భారత్.. కేంద్రమంత్రి అమిత్‌షా**

భారతదేశంలో మావోయిస్టు నక్సలిజం వల్ల దేశ ప్రగతి అక్కడక్కడ కుంటుపడి పోయిందని, నక్సల్స్ ఎరివేతకు అపరేషన్ కగార్ ప్రారంభించనప్పటి నుండి లొంగిపోయిన మావోయిస్టులకు ఉపాధి కల్పిస్తూ, ప్రజాస్వామ్యంలో వారు గౌరవంగా బ్రతికే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. గురువారం చత్తీస్‌ఘడ్‌లో జరిగిన సంఘటన మరో పోలీసు బలగాలకు విజయాన్ని సాధించాయని, నక్సల్స్ ను లొంగిపోవాలని ఎన్నిసార్లు విన్నవించిన వారిలో కదలిక రాలేదని, ఇక వారిపై జాలిచూపే ప్రసక్తేలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెల్లడించారు. వచ్చే 2026 మార్చి 31నాటికి నక్సల్స్ రహిత భారత్‌గా దేశం ప్రశాంతంగా ఉండి తీరుతుందన్నారు. భారత ప్రభుత్వం మావోయిస్టులపై కఠినంగా వ్యవహరిస్తుందని, వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని హోంమంత్రి అమిత్‌షా తేల్చిచెప్పారు.



# యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు చేసేందుకు పకడ్బందీ చర్యలు

## అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోనీ తన చాంబర్ లో యాసంగి మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వరి కోతల వివరాలు, గన్ని సంచుల లభ్యత , వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుట మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమ పద్ధతిలో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్ లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకేపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్పాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షి ంచాలనారు . కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మోలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్ఓ వసంత లక్ష్మి ్త, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు అద్దాలు పగలగొట్టిన ఇంటర్ విద్యార్థులు

ప్రభాత వార్త కొనరావుపేట :

కోనరావుపేట మండల కేంద్రంలోని పలువురు ఇంటర్ విద్యార్థులు, మరిమడ్ల ఏకలవ్య పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థులు ఒకరినొకరు గొడవకు దిగారు. ఈ క్రమంలో మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష రాసి బయటకు వచ్చిన తర్వాత మండల కేంద్రముకు చెందివిద్యార్థులతో గొడవ తలెత్తింది. దీంతో ఏకలవ్య గుతుకుల పాఠశాల విద్యార్థులు తమకు కేటాయించిన స్పెషల్ ఆర్టీసీ బస్సు లో మరిమడ్లలోని పాఠశాలకు తిరిగి వెళుతుండగా మండల కేంద్రానికి చెందిన కొందరు విద్యార్థులు నిమ్మపల్లి గ్రామం వరకు బస్సు ను వెంబడించి అక్కడ కర్రతో బస్సు అద్దాలకు విసిరివేశారు. దీంతో బస్సు అద్దం పగలిపోవడంతో విద్యార్థులు పారిపోయారు. విషయం తెలిసుకున్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డిమరిమడ్ల ఏకలవ్య పాఠశాలకు వెళ్లి జరిగిన ఘటనపై ఆరా తీశారు. అద్దాలు పగలగొట్టిన విద్యార్థుల వివరాలను తెలుసుకుం టున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులకు



మరొసారి ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంచి భవిష్యత్ ఉందనిగొడవలకు దిగి భవిష్యత్ పాడు చేసుకోవద్దని సూచించారు.

## థాయిలాండ్ రోడ్డు ప్రమాదంలో చెల్పూర్ వాసి మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఇటీవల థాయిలాండ్ దేశంలో రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన పుల్ల సృజన్ కుమార్ మృతి చెందారు. జమ్మికుంటలో పెయింట్ షాప్ నిర్వహిస్తున్న సృజన్ ఓ పెయింట్ కంపెనీ వారి ద్వారా థాయిలాండ్ టూర్ కు వెళ్లాడు. కాగా అక్కడ గత నలభై రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. అక్కడే చికిత్స పొందుతూ 25 రోజుల పాటు కోమాలో ఉండి గత నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. కాగా సృజన్ మృతదేహం గ్రామానికి చేరుతుండడంతో శుక్రవారం అంత్యక్రియలు జరగనున్నాయి. మృతునికి భార్య, ఒక కుమార్తె కలదు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని అల్కాపురి ప్రాంతంలో ప్రధాన రహదారి వెంట ఉన్న నాళాలో గుర్తుతెలియని వ్యక్తి మృతి దేహం లభించింది. నాలాలో మృతదేహం ఉందన్న స్థానికుల సమాచారం మేరకు అక్కడికి వచ్చిన శానిటరీ జవాన్ శ్రీనివాస్ పోలీసులకు సమాచారం అందించాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మున్సిపల్ సిబ్బంది చేత మృతదేహాన్ని బయటకు తీయించారు. శవం కుళ్ళిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉండడంతో మృతునికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు. ఘటన స్థలంలో పంచనామా నిర్వహించిన పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించి భద్రపరిచారు. మృతుని వయసు సుమారు 45 సంవత్సరాల పైబడి ఉంటుందని సంబంధికులు ఎవరైనా ఉంటే వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఘనంగా సన్మానం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందరు గురువారం పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు కు శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా ఆకుల మహేందర్ మాట్లాడుతూ బీసీ కులాలకు 42!! రిజర్వేషన్ కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం పెట్టగా అట్టి తీర్మానానికి ఆమోదం తెలిపిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## స్టేడియం గోడ పైనుండి పడి వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

నగరంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఓ వ్యక్తి గోడపై కూర్చొని ఉండగా ఫిట్స్ వచ్చి కిందపడి గాయాలయి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు గౌతమ్ నగర్ కు చెందిన స్వామి ప్రసాద్ 38 భార్య మృతి చెందడంతో కొంతకాలంగా మ మద్యానికి బానిస అయ్యాడు. ఇంటికి వెళ్లకుండా ప్రభుత్వ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న స్వామి ప్రసాద్ గురువారం మధ్యాహ్నం స్టేడియం గోడపై కూర్చొని ఉండగా అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు పంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన నల్లగోని కనుకయ్య గురువారం వృత్తిలో భాగంగా తాటి వనములో తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ మోకు జారీ మీది నుండి పడి తీవ్ర గాయాలు కాగా గమనించిన తోటి కార్మికులు 108 వాహనములో చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రి తరలించారు. కాగా సర్వాయి పాపన్న గీత పారిశ్రామిక మండల అధ్యక్షుడు తిప్పని ప్రభుత్వం 5 లక్షలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశాడు.

## ఆరోగ్య కారణాలతో వ్యక్తి ఆత్మహత్య

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన కొత్తూరి రాజయ్య(53) అనే వ్యక్తి అనారోగ్యం కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపా రు. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజయ్య అనారోగ్య కారణాలతో మానసిక ఒత్తిడితో త్రాగుడుకు బానిసై తన కుటుంబంతో కలిసి కరీంనగర్ లో నివసిస్తూ ఉండగా బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు తన సొంత గ్రామమైనటువంటి పెగడపల్లికి వచ్చి ఇంట్లో ఎవరూలేని సమయంలో జీవితంపై విరక్తి చెంది రాత్రి గొడ్డలితో తల భాగంలో కొట్టుకొని ,ఇంట్లో ఉన్నటువంటి తాడుతో దూలానికి ఉరివేసుకొని మృతి చెందాడని తెలిపారు. గురువారం ఉదయం ఇంటి ప్రక్క వారు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు పెగడపల్లి వచ్చి ఇంటి లోపల గమనించేసరికి తన తండ్రి రక్తపు మరకలతో ఉరివేసుకొని మరణించాడని మృత్తిని కుమారుడు కొత్తూరి విద్యాసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

కోరుట్ల, ప్రభాతవార్త:

పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో గురువారం దొంగతనం జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం కాలనీకి చెందిన కటుకం సరోజన బుధవారం తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లింది. గురువారం ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగలగొట్టి ఉండడంతో అనుమానంతో బీరువా తెరిచి చూడగా అందులో దాచి ఉంచిన తులం బంగారం, 10 తులాల వెండి దొంగతనానికి గమనించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఘటనలో 15 మందిపై కేసు నమోదు

చందుర్తి 20 ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఘటనలో గురువారం 15 మంది టిఆర్ఎస్ నాయకుల పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ, అంజయ్య తెలిపారు, ఎస్ఐ కథనం ప్రకారం ఈనెల 16వ తేదీన చందుర్తి మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్డుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయగా 15 మంది టిఆర్ఎస్ నాయకులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా ఎస్ఐ అంజయ్య మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లపై ధర్నాలు, రాస్తారోకోలు, ప్రజాప్రతినిధుల దిష్టిబొమ్మల దగ్ధం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,

## దైవ దర్శనానికి వెళ్లి ప్రమాదవశాత్తు డ్యామ్ లో పడి విద్యార్థి మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

పుట్టినరోజు సందర్భంగా శ్రీశైలంలో గల మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లిన సాయితేజ అనే విద్యార్థి ప్రమాదవశాత్తు స్నానం చేస్తుండగా డ్యామ్ లో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సాగర్ల సుధాకర్ లక్ష్మి దంపతుల కుమారుడు సాగర్ల సాయితేజ (19) అనే విద్యార్థి హైదరాబాద్ లో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడని, బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా స్నేహితులతో కలిసి శ్రీశైలం దర్శనానికి వెళుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లాడని తెలిపారు. డ్యాంలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు డ్యాములో జారిపడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరణ వార్త విన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కాగా మోత్కులగూడెం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంగన్వాడి కేంద్రాల ద్వారానే పౌష్టికాహారాల పంపిణీ

మెట్ పల్లి సిడిపిఓ మణమ్మ



**కోరుట్ల, ప్రభాతవార్త** అంగన్వాడి కేంద్రాల ద్వారానే పౌష్టికాహారాల పంపిణీ జరుగుతుందని మెట్ పల్లి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి మణమ్మ అన్నారు. గురువారం పట్టణంలోని రహమత్ పుర1 అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్ లను స్టాకు తో సరిపోల్చు కున్నారు. అనంతరం గర్భిణులు, బాలింతలతో సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారానే పౌష్టికాహారాలను అందిస్తున్నట్లు తెలిపారు. పాలు, కోడిగుడ్లు క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.దీని ద్వారా పుట్టబోయే బిడ్డలకు మరియు తల్లులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆమె తెలిపారు. ఆమె వెంట సిడిపివో తో పాటు సూపర్ వైజర్ భారతి పాల్గొన్నారు.

# తడి పొడి హానికరమైన చెత్త మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ గారి ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ 202425 లో భాగంగా గురువారం కోరుట్ల ప్రజలకు మున్సిపల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. రామకృష్ణ మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి, తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగు తుందన్నారు. పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని, పట్టణ ప్రజలు తమ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి, హానికార చెత్తలు గా వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్య క్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు

# కోరుట్ల పురపాలక సంఘంలో చలివేంద్రం ప్రారంభం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పట్టణంలో రోడ్డుపై వెళ్లే ప్రజలకు త్రాగునీరు సమస్య ఉండకుండా పట్టణంలో మహిళా సంఘాల ద్వారా చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ వి.రామకృష్ణ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గల రోడ్డుపై ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సురేష్, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్ కుమార్, ఇన్చార్జి మేనేజర్ క్రాంతి కుమార్, టీ. మ్. సి శ్రీరామ్ గౌడ్, మెప్మా సిబ్బంది, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో స్వామివారికి చక్రస్నానం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** పట్టణంలోని ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో షోడశ (17) వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం సుప్రభాత సేవ నిత్యారాధన శాత్తుముత్తై శాంతి పాఠం యాగశాలలో చతుస్థానార్చన నిత్య హవనం ఆయురారోగ్యం కొరకై సుదర్శన హవనం పంచసూక్తవనం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గల కొలనులో స్వామి, అమ్మవార్లకు చక్రస్నానం చేపట్టగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమాన్ నంది గోపాలచార్య స్వామి పర్యవేక్షణలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు, సముద్రాల శ్రీరామాచార్యులు, శ్రీకాంతాచార్యులు, బాలాజీ స్వామి, వరుణ్ వాసుదేవాచార్యులు, రమణాచార్యులు, ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీపెరంబదూరి శ్రీనివాసాచార్యులు, మఠపల్లి రంగాచార్యులు, ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతులు బూరుగు తిరుమల్ గాయత్రీ దంపతులు, ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, ఉప్పులూరి రాఘవులు, పడాల వెంకటేశ్వరరావు, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు రామ్ రెడ్డి, నాగరాజు ఇల్లెందుల, వెంకట్రాములు, చిలుక గంగాధర్, కాలనీ వాసులు, భక్తులు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిరామ ఆలయ హుండి లెక్కింపు



**కోరుట్ల, ప్రభాతవార్త** పట్టణంలోని శ్రీ సాయి రామా దేవాలయ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ. 2 లక్షల 31వేల 458 నగదు, మిశ్రమ వెండి 560 గ్రాములు ఆలయానికి ఆదాయంగా సమకూరినట్లు ఆలయ ఈవో కాంతరెడ్డి తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు ఎం. రాజమౌళి, సేవా సమితి భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు




# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ చారి, ఖాజీ ఎండి. బాలీఖ్



**కోరుట్ల, ప్రభాతవార్త** మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు రామకృష్ణ చారి, ఖాజీ ఎండి. బాలీఖ్ అన్నారు. మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు రామకృష్ణ చారి, ఖాజీ బాలీఖ్ లు మాట్లాడుతూ సర్వమత సారం ఒక్కటేనని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు. మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు డా. అనూప్ రావు,డా. రేగొండ రాజేష్ , డా.రమేష్, ధర్మారం తహసీల్దార్ వకీల్ ,ఆర్ఐలు అమర్ సమద్, మహమూద్,సీనియర్ జర్నలిస్ట్ గంగుల రామ్ గోపాల్, ముక్కెర చంద్రశేఖర్, సాజిద్ అలీ, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ గౌస్ ఉర్ రహమాన్,ముస్లిం సోదరులు అజరుద్దీన్,కేరళ స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ భారీ,కాంగ్రెస్ నాయకులు, నాయకురాలు,సోగ్రాబీ,అక్బర్ నయీమ్, ప్రజా సంఘాల నాయకులు పేట భాస్కర్, చెన్న విశ్వనాథం,రాజేష్,షాహిద్ తదితరులు పాల్గొన్నారు..

# అన్ని వర్గాల అభివృద్దే ప్రజా ప్రభుత్వం ధ్యేయం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వల్లంపల్లిలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం , ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పై కృతజ్ఞత స మేడిపల్లి, ప్రభాతవార్త అన్ని వర్గాల అభివృద్దే ప్రజా ప్రభుత్వం ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ,రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత, ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలిపినందుకు మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన కృతజ్ఞత సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, అలాగే రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తెలపడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా, నిబద్ధతతో కుల గణన నిర్వహించి విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులగణన చరిత్రలో ఒక మైలు రాయిగా నిలుస్తుందని, బీసీ బిల్లు శాసనసభలో ఆమోదం తెలపడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు..మూడు దశాబ్దాల పోరాటం చేస్తే ప్రజా ప్రభుత్వంలో సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి దేశంలోనే మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగుతుందన్నారు.. మాదిగ మాదిగ ఉపకులాల కోసం ఈ వర్గీకరణ ఉపయోగపడుతుందన్నారు. ఎన్నో సమస్యలు ఎదురైనప్పటికీ క్రమ పద్ధతిలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ అంశాన్ని ఒక కొలిక్కి తెచ్చామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. 59 కులాలను ఏ రకంగా వర్గీకరించాలి, రోస్టర్ విధానం ఎలా ఖరారు చేయాలన్న విషయాల్లో ఏక సభ్య కమిషన్ చాలా లోతుగా విశ్లేషణలు చేసి ప్రభుత్వానికి 199 పేజీల నివేదిక సమర్పించిందని అన్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎస్సీ వర్గాలకు న్యాయం చేయలేమని భావించి నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు..ఆర్టీసీ ఉచిత ప్రయాణం వల్ల ఆడబిడ్డలకు 5005 కోట్ల లబ్ధి జరిగిందని, ఇప్పటివరకు 149.63 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణం చేశారని తద్వారా ఆర్టీసీ ఆక్యుపెన్సి రేషియో 94 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు.500 రూపాయల గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని ఇందుకోసం ఇప్పటివరకు 433 కోట్లు ఖర్చు చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను 50 లక్షల కుటుంబాలకు అందజేస్తూ దానికోసం 1775.15 కోట్లు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం చెల్లించిందన్నారు.. 22,500 కోట్ల వేగంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతోందని



రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇల్లు నిర్మిస్తామని తెలిపారు.రాష్ట్రంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తద్వారా 25.35 లక్షల మంది రైతులకు 20వేల 616 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు.. రైతు భరోసా సహాయాన్ని ఎకరానికి 12 వేల కోట్లు పెంచి ఇందుకోసం 18 వేల కోట్ల బడ్జెట్లు కేటాయించామన్నారు... దేశంలో ఎక్కడా లేనివిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12,000 చెల్లిస్తున్నాం అన్నారు..సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించి ఇప్పటివరకు 1206 కోట్ల రూపాయలను రైతు ఖాతాల్లోకి మళ్లించడం జరిగిందన్నారు. మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో మండలన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గెలుపు ఓటములు సహజం ఓటమి గెలుపుకు నాందిగా భావించాలి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రతి రంగంలో గెలుపు ఓటములు సహజమని ఓటమి గెలుపు కు నాందిగా భావించాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ ఎస్ కె ఎన్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో గురువారం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025,వన్ నేషన్ వన్ ఎలెక్షన్ కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,అదనపు కలెక్టర్ బి ఎస్ లత పాల్గొన్నారుఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి విభాగంలో గెలుపు ఓటములు సహజం.. అన్నారు ప్రతి విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో ఆలోచన ఉంటుందని రాష్ట్రం, దేశం ప్రయోజనాల నిమిత్తం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి.అన్నారునేడు విద్యార్థులు ముందుకు వచ్చి వికసిత భారత్ యూత్ పార్లమెంట్ లో పాల్గొనడం అభినందనీయం.. పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజం పాల్గొనడం అతి ప్రదానం.ఉన్నారువిద్యార్థులు ఉన్నత ఆలోచనలు చేసి గొప్ప స్థాయికి ఎదగాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి



సూర్యం,ప్రిన్సిపాల్ అశోక్,నాయకులు గిరి నాగభూషణం, అడువల లక్ష్మణ్,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,సిరిసిల్ల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్,చెట్ పల్లి సుధాకర్, శరత్ రావు,రంగు మహేష్,ప్రవీణ్ రావు,క్రాంతి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో పీ.ఎం శ్రీ. ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో గురువారం రోజున , పి.ఎం.శ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకంలో భాగంగా ప్రీ ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించడం జరిగిందని బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం ప్రధానోపాధ్యాయుడు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ తెలిపారు, ఇందులో నర్సరీ, ఎల్ కె జి, యూకేజీ, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని, పిఎం శ్రీ పథకం ద్వారా వివిధ రకాల ఫర్నిచర్ ను రౌండ్ టేబుల్స్, కుర్చీలు, జారుడుబల్ల, టాయ్స్,ఆట వస్తువులు, విద్య సామాగ్రి ఆంగ్లం రైమ్స్, ఆల్ఫాబెట్స్, తెలుగు వర్ణమాల, నంబర్స్ బుక్స్ ,పజిల్స్, ఎనిమల్స్, బర్డ్స్ , ఇన్సెక్ట్స్ ,ఫ్రూట్స్ ,ఫ్లవర్స్, వివిధ రకాల వెహికల్స్, హార్స్ రైడర్స్, ఎలిఫెంట్ రైడర్, చార్ట్స్, మోడల్స్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వస్తువులు,వివిధ రకాల ఆట బొమ్మలను కొనుగోలు చేయడం జరిగిందని, వీటిని భద్రపరచడానికి ఒక బీరువాను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గౌరవనీయులు మండల విద్యాధికారి సిరిపురం నాగభూషణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఆటపాటలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో ప్రారంభించడం జరిగిందని ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైవిద్య అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన పీఎం శ్రీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన పేద విద్యార్థులకు ఒక గొప్ప వరం లాంటిది అని తెలిపారు, గ్రామ మాజీ సర్పంచ్ శిల్పా రమేష్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో పీఎం శ్రీ మొదటి దశలోనే మన ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాల ఎంపిక కావడం అదృష్టం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలోని నాణ్యమైన విద్య అందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, జడ్.పి.హెచ్.ఎస్ బీర్పూర్ సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మీ ్మ నరసయ్య ,ఉపాధ్యాయులు యం. రమాదేవి, భోగ నాగరాణి, బి. లలిత ,మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఆనంద దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆనంద దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు 70 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.అనంతరం సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మనిషి జీవిత పరమార్థం ఆనందంగా జీవించడమేనన్నారు.సీనియర్ సిటీజేన్లు నిన్నటి గురించి చింతించడం ,రేపటి గురించి ఆలోచించడం మానివేసి నేటిని ఆస్వాదించడమే ఆనందానికి అసలైన మార్గమని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్ల జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం,మెట్ పల్లి కోశాధికారి వి.ప్రభాకర్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, మహిళా నేతలు రాధ,జలజ,నాయకులు సత్యనారాయణ, దేవేందర్ రావు,నారాయణ,మారుతీ రావు,సామ సత్యమ్ రావు, గడ్డమీది మారుతి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ మందిరానికి పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ముని మనవడు

జగిత్యాల అర్బన్ ప్రభాత:



జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ ్మ గణేశా మందిరంలో బనగానపల్లి కందిమల్లయ్య పల్లి నుండి వేంచేసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ముని మనుమడు ఎనిమిదవ వారసుడు వీరభద్ర స్వామి, లక్ష్మీ ్మ భ్రమరాంబిక, దంపతులు ప్రత్యేక పూజలు చేసి దేవాలయం తరఫున ప్రసాదాలందుకున్నారు. అలాగే పలువురు దంపతులకు ఈ కార్యక్రమంలోసన్మానం అందించి, ఆశీర్వదించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ కన్వీనర్ కోటగిరి శ్రవణ్ కుమార్, యాదగిరి మారుతిరావు, తౌటు రామచంద్రం మరియు గోవింద మాంబ సమేత శ్రీమద్విరాట్ జగద్గురు పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి గాయత్రి విశ్వకర్మ దేవాలయం అధ్యక్షుడు సంకోజి రమణ, దంపతులు, అద్వైత శ్రీ చక్రపీఠం, బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీ ్మ నరసింహా శాస్త్రి, ఆలయ మహిళా అధ్యక్షురాలు సంకోజు లక్ష్మి ్మ, పలువురు సభ్యులు వారి వెంట ఉన్నారు. వీరభద్ర స్వామి, లక్ష్మి ్మ భ్రమరాంబిక, దంపతులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ ద్వితీయ సంవత్సర జనరల్ పరీక్షలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణలో మార్చి 6వ, తేదీన ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర జనరల్ విద్యార్థులకు పరీక్షలు గురువారంతో ముగిసినట్లు ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి పరీక్షల కన్వీనర్ బి నారాయణ తెలియజేశారు.. నారాయణ మాట్లాడుతూ గురువారం జరిగిన రసాయన శాస్త్రం, వాణిజ్యశాస్త్రం, ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలో 5984 విద్యార్థులకు గాను 5848 విద్యార్థులు హాజరైనారు 136 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు..ఈ పరీక్షలలో విద్యార్థులు అనుకున్న విధంగా మార్కులు స్కోరు చేయలేము అనుకుంటే రాబోయే మే నెలలో జరిగే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో మంచి మార్కులు పొందే అవకాశం ఉంది. కావున సమయాన్ని వృథా చేయకుండా ఆయా సబ్జెక్టులు ప్రిపేర్ కావలసిందనీ తెలియజేశారు..



# జగిత్యాల వార్త

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ

### జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా ఇండియా డెంటల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓల్డ్ హై స్కూల్ లో ఉచిత దంత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. నముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపుతారు అని తెలిపారు తినే ఆహారాన్ని బట్టి ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది కనుక తీసుకునే ఆహారము ఆరోగ్యమైన ఆహారం తీసుకోవాలని ఆరోగ్యాన్ని బాగా కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇండియా డెంటల్ అసోసియేషన్ బృందం ప్రభుత్వ పాఠశాలను ఎంచుకొని ఉచిత దంత పరీక్షలు చేసి బ్రేష్‌లు పేస్టులు అందించినందుకు వైద్యులకు ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి బ్రేష లు పేస్టులు అందజేశారుఈ కార్యక్రమంలో ఐడిఏ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు లక్ష్మి ్మనారాయణ కోశాధికారి శ్రీనివాస్ రాష్ట్ర ప్రతినిధి శైలేందర్ రెడ్డి, కళ్యాణ్ ,ప్రణీత్ సృజన,నీలిమ రమేష్, సోమేశ్వర్ మమతారెడ్డి ,నందకిషోర్ రాజేందర్ రాజశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ మార్కెట్ యార్డు లో 1 కోటి 70 లక్షలతో నిర్మిస్తున్న ఫ్లాట్ ఫారం ను పరిశీలించి పనులు నాణ్యత గా జరిగేలా చూడాలని,మామిడి మార్కెట్ సీజన్ వస్తున్న సందర్భంగా మార్కెట్ లో రైతులకు,వ్యాపారులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు జగిత్యాల మండల పట్టణ నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి రాజేశం గౌడ్‌ను కలిసిన జైపూర్ జిల్లా పరిషత్ బృందం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ జిల్లా నుండి వచ్చిన జిల్లా పరిషత్ బృందం గురువారం మాజీ మంత్రి రాజేశం గౌడ్ తో పలు విషయాలు చర్చించారు మాజీ మంత్రివర్యులు తెలంగాణ ఆర్థిక సంఘం మొదటి చైర్మన్ జి రాజేశం గౌడ్ వారు తెలంగాణ లోని జిల్లా పరిషత్ గురించి మరియు పంచాయతీ రాజ్ పనితీరుపై వివరంగా జయపూర్ నుండి వచ్చిన జిల్లా పరిషత్ బృందంతో చర్చించి, అనుభవాలను వారితో పంచుకోవడం జరిగింది.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- మండల పరిషత్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



మహిళలను కోటీశ్వరులు చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల పరిషత్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వేములవాడ రూరల్ మండలానికి 9 లక్షలు విలువ చేసే 23 చెక్కులు, అర్బన్ మండలానికి 5 లక్షల 50 వెలు విలువ చేసే 26 చెక్కులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ నా లగ్గం ఇక్కడే అయ్యింది ఏటా 100 కొట్లు రాజన్న ఆలయానికి ఇస్తం అని మోసం చేశారని అన్నారు.. ప్రతి బడ్జెట్ లో నిధులు కేటయిస్తామని మోసం చేశారు... ప్రజా ప్రభుత్వంలో బడ్జెట్ లో 50 కొట్లు కేటాయించడం జరిగింది..నిన్నటి రోజున భట్టి విక్రమార్క బడ్జెట్ దేవస్థాన అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు.. అలాగే సాగు నీటికి ఇబ్బంది లేకుండా మర్రిపల్లి రిజర్వాయరు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మహిళా తల్లులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చెప్పాలన్నారు.. కేసీఆర్ గతంలో బొంబాయి,దుబాయ్ లో మరణించిన వారికి 5 లక్షల రూపాయల ఎక్స గ్రెసియ ఇస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు..ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ లో మరణించిన వారికి 5 లక్షల ఎక్స్ షియా అందజేశామని తెలిపారు..మహిళలని కోటీశ్వరులగా చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు .మన జిల్లాలో 600 కొట్లు కేటాయించడం జరిగిందన్నారు . మహిళా తల్లులు ముందుకు వస్తె రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇస్తామని చెప్పారు. 30 సంవత్సరాల కల ఎస్సి వర్గీకరణ ప్రజా ప్రభుత్వంలో నెరవేరింది అన్నారు..ఈ రాష్ట్రంలో బీసీ ల లెక్క ఇప్పటివరకు పక్కగా లేదన్నారు . రాజీవ్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సమయంలో దేశంలో కుల గణన జరగాలని తద్వారా వారికి దేశ సంపద ఇవ్వాలని అన్నారు..వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి బీసీ జనాభా 56.37 శాతంగా ఉందని బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచడం జరిగిందని తెలిపారు..శాసనసభలో రెండు చారిత్రాత్మక బిల్లులు ప్రవేశ పెట్టే సమయంలో మీరు ఇచ్చిన అవకాశం ద్వారా నేను అందులో పలు పంచుకోవడం జరిగిందన్నారు..అసలు కుల గణనలో కేసీఆర్, కెటిఆర్ హరీష్ రావు పాల్గొన కుండా ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మార్వో విజయ ప్రకాష్ రావ్, రూరల్ ఎమ్మార్వో ఎండి అబూబకార్ ,ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రా, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, రూరల్ మండల అధ్యక్షులు వకుల భరణం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..




## ఇంటిపన్నుపై రిబేటు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రజలు సకాలంలో ఇంటిపన్ను చెల్లించాలని,వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను పై 5 శాతం రిబేటు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ గురువారం తెలిపారు.ఈసందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు ఇంటి పన్ను బకాయిలు సక్రమంగా చెల్లించి,పట్టణ అభివృద్ధికి సహకరించాలని, అలాగే బకాయిలు చెల్లించి వచ్చే వార్షిక వార్షిక సంవత్సరం 20252026 ఇంటి పన్ను పై 5 శాతం రిబేటును సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని తెలియచేశారు.

## సేవాదళ్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఇటీవల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడుగా నియామకమైన నాయిని సురేష్ గౌడ్ కు జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు కొండపెల్లి కరుణాకర్ రావు, పట్టణ, మండల నాయకులు గురువారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరించే విధంగా ప్రజా సేవ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిరెడ్డి, నాయకులు మర్రి సహదేవ్, మార్గం గంగాధర్, పిప్పర రాజేష్, డాక్టర్ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన గుండర్సు సుధాకర్ రావు(పట్వారీ) బండి శాంత కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారి వెంటా మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్,మహేష్, పోతు అనిల్ తదితరులు వున్నారు.

## ఘనంగా జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలు

రాయికల్ ప్రభాతవార్త :



రాయికల్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ప్రముఖ జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన కాంస్య విగ్రహానికి కుటుంబ సభ్యులు జర్నలిస్టు లు పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం తాజా మాజీ పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు రాయికల్ మండలంలో నుండి మొట్ట మొదట సారిగా వెండి తెరపై వార్తాల వాఖ్యత గా ఎంతో పేరు తెచ్చుకున్న ఆయన తెలంగాణా ఆవిర్భావ అభివృద్ధి సమయం కూడ సేవలందించారు ఈ కార్యక్రమంలో గంగాధర్ సత్తమ్మ, డాక్టర్ మోర సుమన్ రోజా,వైద్యులు శ్రీలత మోర రాం మూర్తి ,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్లా జగదీశ్వర్,ట్రూత్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు నాగమల్ల శ్రీకర్, గంగాధర సురేష్,సయ్యద్ రసూల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీపీసీలో కాంగ్రెస్ నేతల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎఫ్ఐసి క్రాస్ రోడ్డు వద్ద సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ బిసి సెల్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు కంది ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, బిసి జిల్లా కార్యదర్శి మామిడాల రాజేశం, నాయకులు ముచ్చకుర్తి రమేష్, లంబ కిషన్ రెడ్డి, నరసింహా రెడ్డి, పద్మ, సాయి మాధవి, సరిత, సునీత, మాధవి, శంకరమ్మ, మెరుగు తిరుపతి, పెగడపల్లి రమేష్, సదానందం, భరత్ గౌడ్, మెరుగు అభిషేక్, కుక్క శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఘనంగా మల్కాజ్ గిరి ఎంపి రాజేందర్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. భారత్ సురక్ష సమితి ఆధ్వర్యం లో ఎంపి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు సందర్భంగా మర్కడేయ దేవాలయంలో పూజలు నిర్వహించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు , ఎస్ ఎస్ రాజు పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, వేముల దేవారజం, నారేందులా శ్రీనివాస్, గాధసూ భూమన్న, సిరిపురం గంగారాం, ఆర్ ఎస్ ఎస్ మడపెల్లి వీరన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ బాలయ్య, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, తెనుగు భూమన్న తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలు

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలతో మెట్పల్లి పట్టణ మహిళా సమైక్య ఆధ్వర్యంలో గురువారం ఐదు చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ మోహన్ ప్రారంభించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎండాకాలం వేడి తీవ్రత ఎక్కువ అవడంతో ప్రజల దాహర్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,టి పి ఓ రాజేంద్రప్రసాద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, టిఎంసి సోమిడీ శివ,ప్రగతి, రమ్య,ముజీబ్,నరేష్, మహిళా సంఘం సభ్యులు బబ్బురి లక్షి ్మ, చెరుకూరి పద్మ, శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## బిసి సంఘం గ్రామ కమిటీ నియామకం

వీర్నపల్లి ప్రభాత వార్త



వీర్నపల్లి మండలం రంగంపేట బి సి సంఘం గ్రామ శాఖ ఎన్నిక. వీర్నపల్లి మండల జాతీయ బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పర్శాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో రంగంపేట గ్రామ శాఖ నియమిస్తూ.. అధ్యక్షులుగా రాయిని విష్ణు, ఉపాధ్యక్షులుగా నక్క సుమన్,బొజ్జ భాను,ప్రధాన కార్యదర్శిగా పంబాల విద్యాసాగర్, కోశాధికారిగా పొన్నం రాకేష్ ,కార్యదర్శిగా సత్యం,రాయిని అజయ్,జడ్చర్ల సుధీర్,గామా బాలకిషన్,కార్యవర్గ సభ్యులు రాయనీ కృష్ణ,పంబాల వంశీ, నక్క సతీష్,సుతారి రాజేందర్ ను నియమిస్తూ నియమకపత్రం అందజేశారుఇట్టి కార్యక్రమంలో మండల సలహాదారుడు దేశరాజు సత్తయ్య, కార్యదర్శి భూత శ్రీకాంత్, అడివి పదిర గ్రామ శాఖ అధ్యక్షులు బాజీ గారి రాజు,తదితర బీసీ నాయకులుపాల్గొనడం జరిగింది..

## విద్యారంగ బడ్జెట్‌పై అసంతృప్తి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులపై బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం బడ్జెట్ కంటే విద్యాశాఖకు రూ.1816 కోట్లు పెరిగినా,మొత్తం బడ్జెట్‌లో కేవలం 7.57 శాతం మాత్రమేనని, అవి ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ఏమాత్రం సరిపోవని అభిప్రాయపడ్డారు. ఈ కేటాయింపులు తీవ్ర నిరాశకు గురిచేశాయని తెలిపారు. విద్యా కమిషన్‌ను నియమించి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని అరకొర నిధులతో ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కారు విద్యారంగాన్ని ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాలకు సమానంగా అభివృద్ధి చేస్తామని చెబుతూ, మరో వైపు తక్కువ నిధులు కేటాయిస్తే లక్ష్యం ఎలా నెరవేరుతుందన్నారు. విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్ ఎన్నికల హామీ బుట్టదాఖలయ్యిందన్నారు. 'ఇప్పటికే ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని కోల్పోయి 65 శాతం తల్లిదండ్రులు ఆర్థిక భారం అయినా ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల్ని చదివిస్తున్నారన్నారు. తాజా బడ్జెట్‌ను చూస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఇవ్వాలనే ఆలోచన ఉన్నట్లు కనిపించడం లేదని అసంతృప్తి వ్యక్తంచేశారు.

## క్షయ వ్యాధి నిర్మూలననే లక్ష్యం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా క్షయ వ్యాధి నిర్మూలన మరియు టీబీ రహిత జిల్లాగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని క్షయ వ్యాధి జిల్లా అధికారి దండుబోయిన శ్రీనివాస్ అన్నారు. గురువారం గంభీరావుపేట మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాలైన గంభీరావుపేట, ముస్తఫానగర్, లింగన్నపేట, నర్మాల, కొత్తపల్లి, ముచర్ల సబ్ సెంటర్ లలో టీబీ నివారణ పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ ప్రపంచంలోనే అధిక సంఖ్యలో కేసులు మన ఇండియాలోనే నమోదు అవుతున్నాయని, దీని ద్వారా మరణాల సంఖ్య కూడా అధికంగా ఉన్నాయన్నారు. టీబీ అనే మహమ్మారని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఐదు జిల్లాలను ఎంపిక చేసిందని అందులో సిరిసిల్ల జిల్లా ఒకటని తెలిపారు. టీబీ బారిన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టీబీ చాంపియన్ గా గుర్తించి వారికి శిక్షణ నిర్వహించి వారి ద్వారా వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, సి హెచ్ రమేష్, టీబీ సూపర్వైజర్ మహిపాల్ నోడల్ సూపర్వైజర్ అమరావతి లతోపాటు ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ ప్రజలను నిరాశపరిచింది

### కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరు

తంగళ్ళపల్లి ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు న్యాయం జరుగక నానా ఇబ్బందులూ పడుతున్నారంటూ ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను నిరాశ వచ్చిందని,ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు అని అన్నారు.ఆరు గ్యారంటిలకు నిధులు కేటాయించలేదు అని తెలిపారు.రైతు భరోసా,రైతు బంధు ,మహాలక్ష్మి  ్మ, పెన్షన్ల పెంపు వంటి పథకాలను పక్కకు పెట్టారని అన్నారు.మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరు అని పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ కేటాయింపులో సిరిసిల్లకు మొండిచేయి చూపారు అని మండిపడ్డారు.రాష్ట్రంలో 1160 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని చెప్పి వాటికి బడ్జెట్ లో 25!! మాత్రమే కేటాయించడం శోచనీయం అని అన్నారు.సిరిసిల్లకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయ్యేలా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి చొరవ చూపాలి అని తెలిపారు.అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టాం అయిపోయింది అంటే కుదరదు అని అన్నారు.పార్లమెంట్ లో బీసీ కులగణన బిల్లును ఆమోదించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలి అని అన్నారు.నిధులు లేక గ్రామాల్లో జరగవలసిన అభివృద్ధి పనులు ఆగిపోయాయి అని,స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనమే అని అన్నారు.మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి మొండిచెయ్యి చూపారు అని అన్నారు.ఇందిరమ్మ రాజ్యం అంటే ప్రజలను మోసం చేయడమా అని ఎద్దేవా చేశారు.సంక్షేమ పథకాలు గత బడ్జెట్ లో రూ.49 వేల కోట్లు రిలీజ్ చేస్తే కేవలం రూ.29 వేల కోట్లు ఖర్చు



చేశారు అని తెలిపారు.గత మా ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తే మీరు ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నరు అని అన్నారు.ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి రూ.250 కోట్లను అందాల పోటీలు నిర్వహించడానికి కేటాయించడం సిగ్గుచేటు అని విమర్శించారు.సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్దిచెప్పడం ఖాయం అని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేనేత కార్మికులకు అండగా ఉన్నాం,ఇప్పుడు చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసి నేతన్నలకు పని లేకుండా చేస్తున్నారు అని తెలిపారు.బడ్జెట్ లో రూ.370 కోట్ల ను చేనేత రంగానికి కేటాయించడం ఏంటని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేనేత రంగానికి రూ.1200 కోట్లను కేటేయించి నేతన్నను ఆదుకున్నమని అన్నారు.రాష్ట్ర బడ్జెట్ లో రైతాంగానికి సరైన నిధులు కేటాయించక పోవడం బాధాకరం అని అన్నారు.రైతులకు రైతు బంధు,రైతు భీమా అందివ్వాలిన్నారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ డైరీని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,మాజీ జెడ్పీటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ పడగల మానస,వైస్ చైర్మన్ రమణారెడ్డి,నాయకులు కస్తూరి తిరుపతిరెడ్డి, కొయ్యడ రమేష్,కురుమ రాజయ్య, సత్యనారాయణ రెడ్డి,బండి జగన్,అనిల్ రెడ్డి,నవీన్ రెడ్డి,కందుకూరి రామ గౌడ్,పడగల రాజు, గుండు ప్రేమ్,అవధూత మహేందర్,జవహర్ రెడ్డి,నరేష్,జగత్,అనిల్ గౌడ్,అమర్రావు,భాస్కర్ రెడ్డి శ్రీకాంత్ రావు,కృష్ణా,రమణా,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## తహసిల్దార్ గా మారుతి రెడ్డి

గంభీరావు పేట,,ప్రభాతవార్త



గ్తంభీరావుపేట మండల తహసిల్దార్ గా మారుతి రెడ్డి గురువారము చార్జి తీసుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ లగిశెట్టి భూపతి వేములవాడ కు బదిలై వెళ్లగా, ఆయన స్థానంలో వీర్నపల్లి మండల తహసిల్దార్ గా పనిచేసిన మారుతి రెడ్డి ఇక్కడ బాధ్యతలు తీసుకున్నారు.

## పదతరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట గ్రామంలో శాలివాహన సంఘం మండల ఉపాధ్యక్షుడు మూడపల్లి వంశీ పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులను గురువారం అందించారు. శాలివాహన సంఘం మండల ఉపాధ్యక్షుడు మూడపెల్లి వంశీ అందించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. పదిలో సాధించిన మార్కులు ఉన్నత విద్యకు ఎంతో దోహదపడుతాయన్నారు. ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు.



## పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ముస్తాబాద్ మార్చ్ 20 ప్రభాతవార్త

ముస్తాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్షలకు ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుల బాలికల పాఠశాలలో, రెండు సెంటర్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని మొత్తం విద్యార్థులు 534 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ రాజిరెడ్డి తెలిపారు. మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు 8 గంటల వరకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఎంఈఓ సూచించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 సమయం వరకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు వచ్చేటప్పుడు పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులు ,పెన్సిల్, స్కేల్, మాత్రమే తీసుకురావాలని ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని వారు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 కోడ్ అమల్లో ఉందన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రాల్లో మంచినీటి, నీడ, విద్యుత్, మెడికల్, తదితర ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి 100!! ఉత్తీర్లు కావాలన్నారు.ఈ విద్యా



సంవత్సరం నుంచి విద్యాశాఖ కొత్తగా పదవ తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్లెట్ తో పాటు ఓఎంఆర్ షీట్ కొత్తగా ప్రవేశపడుతున్నారని విద్యార్థులు జాగ్రత్తలు పాటించి రాయాలన్నారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలకు సి ఎస్ చీఫ్ సూపర్డెంట్ లుగా రవీందర్. మురళీధర్ రావు. 29 మంది ఇన్విజిలేటర్. అలాగే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పొలాలు ఎండిపోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యాసంగి పంటకు నీటి విడుదలపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పొలాలు సరిగా నీటి సరఫరా కొరకు అందు బాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డి 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం, ఎండ తీవ్రత వల్ల ఆవిరి లో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలాలకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాల్వల పై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికారులను తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, మంథని ఈఈ బాల రామయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

**10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా హైదరాబాద్ నుంచి పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కలెక్టర్ తన చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో తప్పనిసరిగా బందోబస్తు ఉండాలని, ఎక్కడ ఎటువంటి లీకేజీ లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ ఉందని తెలిపారు. పరీక్షల నిర్వహ ణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. పరీక్ష కేం ద్రాల వద్ద నిరంతర వి ద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు . విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు .ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది , ఆశా సిబ్బంది, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశిం చారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షి ంచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లు పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో 10వ పరీక్షలకు 11,865 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అన్నారు. పరీక్షల నిర్వహించే సిబ్బంది, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లకు శిక్షణ అందించామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలు మాట్లాడితే దాడులా? నా మాటలు తప్పని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా...

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

మానకొండూర్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడింది నిజం కాదా? అవినీతిపరులపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది నిజం కాదా? పత్రికలలో వచ్చిన వార్తలు నిజం కాదా? నేను మాట్లాడిన మాటలు తప్పని నిరూపిస్తే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ముక్కునేలకు రాస్తా, ఆధారాలతో నిరూపిస్తే నువ్వు ముక్కు నేలకు రాస్తావా?అని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సవాలు విసిరారు. గురువారం మానకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో వాస్తవాలు మాట్లాడితే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులను పురమాయించి నా ఇల్లు ముట్టడికి పిలుపునివ్వడం సిగ్గుచే టన్నారు. రసమయి అనేవాడు భయానికి లొంగే వ్యక్తి కాదని, ప్రతిపక్ష నేతగా ప్రజల గొంతుకగా ప్రజల సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. మీ కాంగ్రెస్ కార్యకర్తలు పిరికేడు, మా గులాబీ దళం పుట్టెడు, ముట్టడికి వచ్చిన కార్యకర్తలను చూసిజాలేసి వదిలేశా, నా గులాబీ సైన్యానికి ఒక సైగ చేసి ఉంటే నీ కార్యకర్తలు తిరిగి వచ్చేవారేనా, ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ముట్టడి అంటే నీకు తెలియదు, నా గులాబీ సైన్యంతో ముట్టడి చేస్తే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గడ్డి పోస కూడా మొలవదని హెచ్చరించారు. 10 సంవత్సరల కాలంలో మనకొండూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిర్మించి 60 ఎకరాలకు సాగునీరు అందించానని చెప్పారు. నియోజకవర్గంలో దాదాపు 100 గ్రామపంచాయతీ కార్యాలయాలు, కుల సంఘ భవనాలు, రోడ్లు, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. నియోజకవర్గంలో పది సంవత్సరాలలో లేని నీళ్ల కరువు కాంగ్రెస్ 15 నెలల పాలనలో నీళ్ల కరువు కనపడుతుం దన్నారు. పెద్ద లింగాపూర్ గ్రామంలో సాగునీరు లేక వారి పంట ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతుంటే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే హోలీ సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. ఏమ్మెల్యే నారాయణ కు ధైర్యం ఉంటేనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఒక్కడినే వస్తా అభివృద్ధిపై చర్చకు సిద్దామా అని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ వాణి నగర్ కు చెందిన యూత్ నాయకులు పుట్ట దినేష్ అనారోగ్యం తో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు చందా పృథ్వీ, గుర్రం రాము, కోటేశ్వర రావు, యం ఏ ఆరీఫ్, రాకేష్, క్రాంతి, తదితరులు ఉన్నారు.

# కంకర పోసి వదిలేశారు

- సంవత్సర కాలంగా ఇదే పరిస్థితి
- దుమ్ము దూళితో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ఆవేదన

కొనరావుపేట, ప్రభాతవార్త:





కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామం నుంచి ఘర్జనపల్లి వరకు ఒక కిలోమీటర్ మేర తారు రోడ్డు నిర్మాణం కోసం గత సంవత్సరం క్రితం పనులు చేపట్టారు. అయితే సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం కోసం కంకర పోయించి చదును చేయించి వదిలేశాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పోసిన కంకరపై తారు వేసి రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ మార్గం పక్కనే ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిత్యం వందలాది వాహనాల రాకపోకల కారణంగా దుమ్ము, దూళి ఎగిసి ఎండ్ల పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగే నీరు, తినే అన్నంపై దుమ్ము పడుతుందని, అంతేగాకుండా దుమ్ము, దూళి కారణంగా శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు ఎదురవ్వడమే కాకుండా శ్వాస కోశ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ మార్గంలో తారు రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మానేరుపై వంతెన నిర్మాణం కోసం సర్వే

**పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయ రమణారావు**

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని రూపు నారాయణపేట నుండి విలాసాగర్ మీదుగా వంతెన నిర్మాణానికి 80 కోట్లు నిధుల విడుదలకు ఆమోదం రాగా మానేరు నదిపై వంతెన నిర్మాణం చేయటానికి సర్వే పనులు కొనసాగించే తీరుపై రిక్కి సంస్థ అధికారులు గురువారం ఎమ్మెల్యే విజయ రమణారావు మరియు ఆర్ అండ్ బి అధికారులతో కలిసి నిర్మాణ ప్రదేశాన్ని , అధికారులు సర్వే చేస్తున్న పనులను పరిశీలించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులు వంతెనకు సంబంధించిన మ్యాపును చూపెడుతూ సర్వే పనుల గురించి పూర్తిగా వివరించారు అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మానేరు పై బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికే ఆలస్యం అయిందని ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున ఈ పనులు కొంచెం ఆలస్యం అయిందని అధికారులు ఈ సర్వేను త్వరగా పూర్తి చేస్తే ఎండాకాలంలోనే మానేరు నదిపై పిల్లర్ల నిర్మాణం చేసేందుకు సులువుగా ఉంటుందని అందుకోసం సర్వే పూర్తి అయిన వెంటనే టెండర్ ప్రక్రియ మొదలుపెట్టి పనులు వెంటనే జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు మానేరు నదిపై వంతెన నిర్మిస్తే ఓదెల మండల ప్రజలు జమ్మికుంట, వరంగల్ పోవటానికి సుమారు 10 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు భూ సర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినారు భూ సర్వే పూర్తయిన వెంటనే పనులకు టెండర్ పిచ్చి శంకుస్థాపన చేసుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో రూఖి సంస్థ అధికారి మధుసూదన్ రెడ్డి మరియు ఆర్ అండ్ బి అధికారి గుణశేఖర్ రెడ్డి సింగిల్విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచులు అంకం రమేష్ పడాల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు నీళ్ల శ్రీనివాస్ బొంగోని శ్రీనివాస్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు.

**కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:**

పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబందించిన ఉత్తుర్వులు గురువారం వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీసు కమీషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# జోష్ నింపిన అల్ఫోర్స్ బ్లింక్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థికి సాంస్కృతిక కార్యక్రమాల చాలా అవగాహన కల్పించాలని,వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య యు.ఉమేష్ కుమార్ అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి, ఇతర అతిధులతో కలసి గురువారం కరీంనగర్ వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో " బ్లింక్" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని దీంతో వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలన్నారు. దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డా.వి.నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు.విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నదని హర్షం వ్యక్తం చేసారు.అనంతరంనరేందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయడం చాలా గొప్ప విషయమన్నారు. విద్యార్థులకు గత 35 సంవత్సరాలుగా నాణ్యతమైన విద్యనందించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.అందరి సహాయసహాకారాలతో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేస్తాందని ఆశాభావం వ్యక్తం చేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి "జనని జనని","ఛలో...ఛలో వచ్చిందమ్మా...ఆనందం తెచ్చిందమ్మ", "స్నేహితుడా... ఓ స్నేహితుడా", "ఓయ్ బాటసారి.. చూద్దామా మన వేడుకలను చాలా ఆకర్షించాయి. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసి శుభాభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రెనే హాస్పిటల్ ఆద్వర్యంలో బైక్ ర్యాలీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

"ప్రపంచ తల గాయాల అవగాహన దినం"ను పురస్కరించుకొని రెనే హాస్పిటల్, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసు డిపార్ట్మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో బైక్ ర్యాలీనీ విజయవంతంగా గురువారం నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరికీ రోడ్డు ప్రమాదాల వల్ల తలకు బలమైన గాయాలు కావడంతో నేడు దేశంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం లేదా శాశ్వత అంగ వైకల్యంతో నిండు జీవితాలు కోల్పోవడం జరుగుతోంది. కేవలం హెల్మెట్ ధరించడం ద్వారా తలకు ఎటువంటి గాయాలు కాకుండా ఉండొచ్చని ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని, ప్రతి ఒక్కరికీ హెల్మెట్ ధరించడం పట్ల అవగాహన పెంపొందించాలన్న సదుద్దేశ్యంతో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఏసిపి వెంకట్ స్వామి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. బైక్ ర్యాలి రెనే హాస్పిటల్ నుండి మంచిర్యాల చౌరస్తా, గాంధీ రోడ్డు, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, బస్ స్టాండ్ ద్వారా గీతా భవన్ వద్ద గల తెలంగాణా చౌక్ వద్దకు చేరుకోవడం జరిగింది..అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ అలాం చేతుల మీదుగా సుమారు 200 మంది మున్సిపల్ కార్మికులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది కి ఉచితంగా హెల్మెట్స్ పంపిణీ చేశారు.సిపి గౌస్ అలాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది తల గాయాల కారణంగా ప్రాణాలను కోల్పోతున్నారు.తల గాయాలు అనేవి కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు, ఇవి కుటుంబాలను, సమాజాన్ని ప్రభావితం చేసే గొప్ప సమస్య అని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. అనంతరం రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన వైద్య వృత్తిలో చాలా వరకు ప్రమాదాలు జాగ్రత్తలు పాటించక పోవడం వల్లనే జరిగాయని, ఒక రోడ్ ప్రమాదం జరగడం వల్ల కేవలం ప్రత్యక్షంగా ఒక వ్యక్తి గాయపడడం లేక చనిపోవడం మాత్రమే జరుగుతోందని అందరు అనుకుంటారు. కానీ ఒక కుటుంబం మొత్తం ప్రభావితం అవుతుందని చిన్న తనంలోనే తల్లితండ్రులను కోల్పోయే పరిస్థితి, సరైన సమయంలో కుటుంబానికి అంది వచ్చే వయసున్న సంతానాన్ని కోల్పోయే తల్లితండ్రులను తన కెరీర్ లో ఎంతో మందిని చూశానని అన్నారు. కేవలం వాహనం నడిపేవారే కాక వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, ఒక వేళ కార్ లో వెళితే తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనం అనేది సుఖవంతమైన ప్రయాణానికి మాత్రమే అని వేగమంతమైన ప్రయాణానికి కాదు అనే విషయం అందరు తప్పకుండా గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఇన్ఫర్టిలిటి స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని, సిఐలు కోటేశ్, సృజన్ రెడ్డి ,జాన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ , రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫీజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా. మునీష్, డా.కృష్ణా రెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఘన్ శ్యామ్, సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, తెలంగాణా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ రెడ్డి , తుమ్మల రమేష్ రెడ్డి, శేఖర్, లతో పాటు సుమారు 300 మంది హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గంగుల విస్తృత పర్యటన

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విస్తృతంగా గురువారం పర్యటించారు. మొదటగా కొత్తపెల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినటువంటిసిఆర్ఆర్ నిధులు సుమారు నాలుగున్నర కోట్ల రూపాయలతో



ఖాజీపూర్ నుండి ఐలవాని పల్లెకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్లకు అధికారులకు తగు సూచనలు చేశారు. రోడ్డును నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అక్కడినుండి కరీంనగర్ పట్టణంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ కు ఎమ్మెల్యే చేరుకొని మాజీ కార్పొరేటర్ జంగిలి సాగర్ తో కలిసి, డిఎంఎఫ్టి నిధులు సుమారు 40 లక్షల రూపాయలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరంకరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపూర్ వార్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు కోటిన్నర రూపాయల సిఆర్ఆర్ నిధుల ద్వారా గోపాలపూర్ నుండి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో సాగు నీరంధక పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి ఒక్క రూపాయి మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు.

# హక్కుల సాధన కోసం ఢిల్లీ తరలి వెళ్లిన ఎల్ఐసీ ఏజెంట్లు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :**

భారతీయ జీవిత భీమా సంస్థ ఎల్ ఐ సీ ఏజెంట్ల హక్కుల సాధన, పాలసీ దారులకు అందించే లాభాలను యదా విధిగా కొనసాగించాలని కోరుతూ బుధవారం రోజున ఢిల్లీ లోని రాం లీల మైదానం లో జరిగిన ఆల్ ఇండియా లియాఫీ జేఏసీ నిరసన, మహా ధర్నా కార్యక్రమం లో భాగంగా హుస్నాబాద్ బ్రాంచ్ లియాఫీ లీడర్లు, సీనియర్ ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా లియాఫీ డివిజన్ లీడర్ల ఆదేశాల మేరకు ఢిల్లీ లో నిరసన పాల్గొనడం జరిగిందని, పాలసీ దారులకు అందించే బోనస్ ను పెంచాలని, పాలసీ లపై జీఎస్టి, సర్వీస్ ఛార్జి ఎత్తి వేయాలని, మినిమం లక్ష రూపాయల పాలసీని కొనసాగించాలని, ఏజెంట్లకు ఎల్ ఐ సీ అందించే సదుపాయాలు అన్ని యథావిధిగా అందించాలని, మార్పులు చేసి ఏజెంట్ల ఆర్థిక భరోసాను దెబ్బ తీసే ఐ ఆర్ డీ ఎ విధానాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని, ఏజెంట్ల మనుగడను నాశనం చేయవద్దని వారు కోరారు. ఢిల్లీ లో జరిగిన ఈ ధర్నా లో హుస్నాబాద్ బ్రాంచ్ లియాఫీ నాయకులు గట్టు రాములు, వెల్ది శ్రీనివాస్ రావ్, కర్ర దామోదర్, గౌరబోయిన కొమురెల్లి, ప్రభాకర్, బాలయ్య, దామోదర్, భాస్కర్, రాజారాం, రాజు తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ లో జరిగిన ఇట్టి మహా ధర్నాకు మద్దతుగా హుస్నాబాద్ బ్రాంచ్ లో శాంతియుత గేట్ ధర్నా నిర్వహించి, విధులకు దూరంగా ఉండి నిరసన వ్యక్తం చేసిన వారిలో లియాఫీ నాయకులు వేముల వీరస్వామి, అన్నాడి మల్లారెడ్డి, దూడం నాగభూషణం, మావురపు రాజు, వెల్దండి రాజేంద్రప్రసాద్, జాగిరి రాజు, వెల్దండి మార్కండేయ, గుండ సంపత్ రెడ్డి, ఎం వెంకటయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు కోసమే జమిలి ఎన్నికలు..

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాతవార్త):

భారతదేశంలో వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానం 1967లోనే ఉందని, దేశ వ్యాప్తంగా ఒకేసారి జమిలి ఎన్నికలు జరిగితే అనేక ప్రయోజనాలు ఉంటాయని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం జమ్మికుంట మండల కేంద్రంలో జరిగిన జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల బిజెపి నేతల శాఖ ఆధ్వర్యంలో వన్ నేషన్, వన్ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ వన్‌నేషన్, వన్ ఎలక్షన్‌తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని, లోకసభ, అసెంబ్లీలకు కలిపి, దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే, భారీగా ప్రభుత్వ ధనం వృధ కాదని, ఖర్చులు తగ్గుతాయని అధ్యక్షులు కృష్ణారెడ్డి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాలోచనలతో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే, సమయం ఆదాతో పాటు పదే పదే పలుమార్లు ఎన్నికలు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలుకు తరుచు ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశం నలుమూలాల ఓటర్ల పోలింగ్ శాతం ఘననీయంగా పెరుగుతుందని కృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1967వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు లోకసభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దుకావడం 1970లో ఒక యడాది ముందే లోకసభ రద్దు చేయడంతో ఈ జమిలి ఎన్నికల విధానం మారిపోయిందని కృష్ణారెడ్డి తెలిపారు. 1983లో అప్పటి ఎన్నికల కమీషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చిందని, 1999లో లా కమీషన్ నివేదిక ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తినప్పటికి అది ఆచారణలోకి రాలేదని బిజెపి అధ్యక్షులు పేర్కొన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోకసభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని వేరేవేరు సమయాలలో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న ఆర్థిక భారాన్ని అరికట్టడానికి ప్రజాధనాన్ని వృదాకాకుండా ఎన్నికల నిర్వాహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావల్సిన అవసరం ఉందని భారత మోడి ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఆ దిశగానే 2016లో ప్రధాని నరేంద్రమోడి జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. 2022 డిసెంబర్‌లో జమిలి ఎన్నికలపై లా కమీషన్ పలు రాజకీయ పార్టీలు ఈసి

ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, నిపుణుల కమిటీలను ఆహ్వానించిందని కృష్ణారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి

రామ్‌నాథ్ కోవింద్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ నివేదికలో లోకసభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టపరమైన మార్పులను ఆ కమిటీ సూచించిందని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వాహణ జరిగితే ప్రజాధనం వృదా కాదని అభివృద్ధి సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని ఆ కమిటీ పేర్కొందన్నారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే లోకసభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని అనంతరం 100 రోజుల్లోగా నగర పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని యోచన ఉందన్నారు. నిపుణుల కమిటీల సిఫారసులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదం తెలపవల్సి ఉంటుందని బిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి సవివిరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలగాని రాజు, పట్టణ కన్వీనర్ ఆకుల రాజేందర్, కో కన్వీనర్ జీడి మల్లేష్, జడల శ్రీనివాస్, కోరే రవీందర్, కేతిపల్లి రమాదేవి, నిరూపరాణిలతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు..

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు..

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాతవార్త):

రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను గురువారం హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నేతలు హైదరాబాద్, హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాలలో ఘనంగా జరుపుకున్నారు. బిజెపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు హైదరాబాద్ తరలివెళ్లి ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు తినిపించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో బిజెపి నాయకులు పల్లెపు రవీందర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించగా, బిజిగిరిషరీఫ్ దర్గాలో మైనార్టీ నాయకులు యండి నజీరొద్దిన్ ఆధ్వర్యంలో దర్గాలో చాదర్‌లు కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా నజీరొద్దిన్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, రాష్ట్రంలోనే హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో నిలిపారని నజీరొద్దిన్ కొనియాడారు. ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా ప్రతి పేదవానికి ఎదో విధంగా, తనకు తోచిన విధంగా సహాయం అందించారన్నారు. గత కొంత కాలంగా నియోజకవర్గంలోని ప్రజలు నెమరువేసుకుంటున్నారని, ఈటల రాజేందర్ లేనిలోటు నియోజకవర్గ ప్రజలు ఈ రోజు వరకు తట్టుకోలేకపోతున్నారని, ఐదు మండలాల పరిధిలో నిత్యం ఈటల రాజేందర్‌ను అన్ని వర్గాల ప్రజలు, పలు పార్టీల నేతలు ఈటలను గుర్తు చేసుకోవడం, ఈటలకు ప్రజల హృదయాల్లో మొదటిస్థానంలో నిలిచిపోయాడని నజీరొద్దిన్ గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు యాకుబ్, శనిగరపు రవి, పుల్లూరి ప్రశాంత్, రాజేందర్, ప్రసాద్, ఈశ్వర్, శివలతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వేడుకలు

వీణవంక, (ప్రభాత వార్త):

వీణవంక మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ ను ఘనంగా డీజే పాటలతో, బస్టాండ్ ఆవరణము నుండి శివాలయ టెంపుల్ వరకు బైక్ ర్యాలీతో స్వాగతించి, రెండు దేవాలయాలకు వాటర్ రిఫ్రిజిరేటర్లు ప్రారంభించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, పది మంది పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందించడంతో పాటు పేద కుటుంబాలకు రెండు బస్తాల బియ్యం అందించి, దాదాపు 200 నుండి 300 మందికి డయాబెటిస్ ఉచిత చెకప్ చేయించడం, దీనితో పాటు మందులు కూడా ఇవ్వడం జరిగింది. వీణవంక మండలంలోని వికలాంగుల సంఘానికి 14 వేల రూపాయల ఆర్థిక సాయం కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీణవంక జోన్ చైర్మన్ రామిడి శ్రీధర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ, వీణవంక మండలానికి రావడం, వారి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు చేయడం, మా వీణవంక వాసవి క్లబ్, వనిత క్లబ్, జమ్మికుంట వికెఎస్సి వారికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడతామని హర్షం వ్యక్తం చేశారు. ఇదే కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్, నడికుడ కొత్త క్లబ్బులు కూడా ఆవిష్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, రీజినల్ ఇంచార్జ్ పవిత్రం శ్రీనివాస్, గవర్నర్ ఇల్లందుల కిషోర్, రీజినల్ సెక్రటరీ నూక కృష్ణ, ఆర్సి ఐత రమాదేవి, ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షులు చిట్టిమల్ల హరిబాబు, అయిత స్వాతి, శ్రీనివాస్, రమేష్, వీణ శ్రీ, జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ లెంకలపల్లి శరత్, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# బాలికల విద్య మనందరి బాధ్యత..

## ఆకినపల్లి శిరీష

జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాతవార్త):

సమాజంలో ఒక ఇంటిలో ఆక ఆడపిల్ల విద్యావంతురాలైతే ఆ కుటుంబంలో అందరు సమాజంలో అన్ని విదాల రాణిస్తారని బాలికల విద్యను మరింత ముందుకు తీసుకెళ్లావల్సిన బాధ్యత మనందరి ఉందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఆకినపల్లి శిరీష అన్నారు. గత 15రోజులుగా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లదకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని



పలు కెజివిబి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదోవ తరగతి చదువుతున్న బాలికలకు పరీక్ష ప్యాడ్‌లు, సర్టిఫికెట్స్ భద్రపర్చే ఫైల్స్ అందరికి అందజేస్తు వస్తున్నారు. గురువారం హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదోవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీలకు ప్యాడ్‌లు, సర్టిఫికెట్స్ ఫైల్స్ ను అందజేసారు. పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఇంత కాలం కష్టపడి చదివిన చదువులను పరీక్షల రాసే గదిలో నిబ్బరంగా మానసికంగా దృడంగా ఉండి, ఒక్కొక్క ప్రశ్నను ఒకటికి రెండుసార్లు చదివి జవాబులు రాయాలని, వారిలో ధైర్యాన్ని కల్పించారు. బాలికల విద్య మరింత బలోపేతం కావాల్సిన అవసరం మరింత అవసరం ఉందన్నారు. తాను చిన్ననాటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, యూనివర్సిటీ స్థాయిలో చదివి పిజీలు చేసానని, మీరంత అంతకు మించి ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్పవారుగా జీవించాలని ఆకినపల్లి శిరీష ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాజా, మాజీ సర్పంచ్ కు పరామర్శ

బోయినిపల్లి, (ప్రభాత వార్త):



బోయినిపల్లి మండలం వెంకటరావుపల్లి గ్రామ తాజా, మాజీ సర్పంచ్, సర్పంచుల జేఏసి జిల్లా కార్యదర్శి బూర్గుల నందయ్య కాలు తుంటి ఆపరేషన్ జరిగింది. గురువారం తన నివాసంలో నాయకులు కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్ప ంచుల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్, జిల్లా నాయకులు చిందం రమేష్, గుంటి శంకర్, కొప్పుల స్వామి, జూలపల్లి అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం సాధించిన జగదీష్ కు సన్మానం

బోయినిపల్లి, (ప్రభాత వార్త):

బోయినిపల్లి మండలం బూరుగు పల్లి గ్రామానికి చెందిన మ్యాన జగదీష్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం సాధించిన సందర్భంగా గురువారం బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి రాజ్యాధికార సమితి నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్, బిజెపి జిల్లా నాయకులు దురిశెట్టి ఆంజనేయులు, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకులు కొలుపుల కార్తీక్, మండల నాయకులు గణేష్ పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి ముందుండి కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసి ముందుండి కృషి చేస్తుందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ అన్నారు. గురువారం సింగరేణి సెక్టార్ 2లోని సి జోన్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను కలిసి అనంతరం ఆయన మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న సి జోన్, డి జోన్ కార్మికులను యాజమాన్యం టెండర్ కాలపరిమితి ముగిసిందని ఇరవై రోజుల పాటు పనిలోకి తీసుకోకుండా పక్కకు పెడితే ఎఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ 1 సివిల్ అధికారులతో మాట్లాడి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. యాజమాన్యం సి జోన్, డి జోన్‌లకు టెండర్‌లను పిలిచిందని, ఇది ఎఐటియుసి కృషి అని కార్మిక వర్గం గుర్తించాలని ఆయన అన్నారు. కొంతమంది వ్యక్తులు ఏ యూనియన్‌తో సంబంధం లేకుండా, కార్మికుల దగ్గరకు రాకుండా, అధికారులతో మాట్లాడకుండా కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర నాయకుల పేరుతో, సోషల్ మీడియా పేరుతో మేమే సాధించామని గొప్పలు చెప్పుకొంటున్న వారి ప్రచారాన్ని కాంట్రాక్టు కార్మికులు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు కోట వెంకన్న, చంద్రయ్య, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద 22న ధర్నా

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

పెరుగుతున్న నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు తెలిపారు. సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం ఎన్టీపీసీ సిఐటియు ఆఫీసులో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్లలో కనీస వేతనాల డ్రాఫ్ట్ జివోలను 2024 జనవరి 29న విడుదల చేసిందని, వేతనాలు నిర్ణయం అశాస్త్రీయంగా చేసిందని, ఉన్న కరువు భత్యం (విడిఏ)ను ప్రస్తుతం పొందుతున్న బేసిక్ వేతనంలో కలిపారే తప్ప కొత్త డ్రాఫ్ జిఓలలో ఒక్క పైసా పెంచలేదని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జివోలను సవరించాలని, కనీస వేతనం నెలకు



26 వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదు నోటిఫికేషన్లు ఇచ్చిన జీవోలను గెజిట్ చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే ఈ ధర్నాలో వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గీ!!ట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు ఎం.రామాచారి, కె.పురుషోత్తం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# క్రిసెంట్ పాఠశాలలో డిజిటల్ విద్యా విధానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు డిజిటల్ విద్యా విధానంపై గురువారం అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్రిసెంట్ పాఠశాలల సీఈఓ శ్రీ సయ్యద్ తహబిలాల్ , మేనేజింగ్ డైరెక్టర్ జమీరొద్దీన్ హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానం లో మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా విద్యార్థులలో నైపుణ్యమును పెంచే విధంగా విద్యను మా పాఠశాలలో అందిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగానే నర్సరీ నుండి 5వ తరగతి వరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ విద్యా విధానం ప్రవేశపెడుతున్నామని వారన్నారు. పదిసార్లు చదివే దానికంటే ఒక్కసారి రాయడం మంచిది, పదిసార్లు రాయడం కంటే ఒకసారి చూసి నేర్చుకోవడం మంచిదనీ విద్యావేత్తలు అన్నట్లుగా దీనిని ఆదర్శంగా తీసుకొని ఈ విధానాన్ని ప్రవేశపెడుతున్నామని అన్నారు దీని ద్వారా విద్యార్థులలో విద్యా నేర్చుకునే విధానం లో ఆసక్తి నైపుణ్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నసీర్ వైస్ ప్రిన్సిపల్ జాఫర్,జనరల్ ఇంచార్జి ఫర్జానా మరియు విద్యార్థులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, ప్రభాతవార్త:



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పట్టణంలోని ఈద్గాల వద్ద చేస్తున్న ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు, రామగుండం కార్పొరేషన్, సింగరేణి అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ మహాంకాళి స్వామి మాట్లాడుతూ రంజాన్ పర్వదిన వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్ని అసౌకర్యాలను కల్పిస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఈద్గాల ప్రదేశాలలో క్లీనింగ్ చేయడంతోపాటు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు వేదిక, వేసవి సందర్భంగా మంచినీటి సదుపాయం, టెంట్లు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు, రామగుండం కార్పొరేషన్, సింగరేణి అధికారులు ఉన్నారు.

# 11వ డివిజన్‌లో దంత వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:




శ్రీకాంత్ టెండల్ ఆసుపత్రి వారిచే రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరి చందన్, డాక్టర్ రేష్మలు దంత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మోహన్, ప్రశాంత్, రచన, ఈర్ల ఓదెలు, అడ్డూరి దుర్గయ్య, లంక పోశం, ములుగూరి రజిత, శకుంతల, సుకన్య, రాజేశ్వరి, మధునమ్మ తదితరులున్నారు.

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని వకీలుపల్లి గనిలో పని చేస్తూ 2024 సంవత్సరంలో 100 లోపు మస్టర్లు చేసిన గైర్హాజరు ఉద్యోగులు 45 మందికి, 2025 సంవత్సరంలో ఇప్పటి వరకు జీరో హాజర్లు ఉన్న 44 మంది ఉద్యోగులకు గని మెనేజర్ రవి కిరణ్ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గురువారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఉద్యోగి భార్య బిడ్డల పోషణ భాద్యత నెరిగి వారి వారి ఉద్యోగాలను చక్కగా నిర్వర్తించాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులను కలిసి నివృతి చేసుకొని, గైర్హాజరు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. 14 మంది వారి కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని ఇకపై సక్రమంగా విధులకు హాజరవుతామని అంగీకార పత్రంలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం శ్యామ్ ప్రసాద్, జిఎం కమిటీ సభ్యులు మామిడి మహేందర్, వెల్ఫేర్ విభాగం క్లర్క్ కుమారస్వామి, గైర్హాజరు ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రి అడిషనల్ సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో ఆర్జీ 1 పరిధి లోని జిడికె 2వ గనిపై ఉద్యోగులకు వేసవి కాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య సంరక్షణ, వడదెబ్బ నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గని మెనేజర్ అల్లావుద్దీన్, సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటేశ్వర్లు, సెక్షన్ ఇన్‌ఛార్జి టి.శంకర్, డబ్ల్యూఓ డి.గణేష్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ వెంకటయ్య తదితరులున్నారు.

# 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాధికారి నరేంద్ర చారి తెలిపారు జడ్పీహెచ్ఎస్ సుల్తాన్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ ధూళికట్ట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల నుండి 38 మంది బాలురు 31 మంది బాలికలు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించే పరీక్షలకు గంట ముందు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకోవాలన్నారు ఐదు నిమిషాల తర్వాత హాజరైన విద్యార్థులను పరీక్షలకు అనుమతి ఉండదని తెలిపారు పరీక్షల చీఫ్ సూపర్డెంట్ గా రమేష్ డివో గా శ్రీనివాస్ రెడ్డిని విద్యాధికారులు నియమించారు.

# డిప్యూటీ కమిషనర్‌కు సిపిఎం నేతల వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ, అన్నపూర్ణ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌కు సిపిఎం ఎన్టీపీసీ, రామగుండం ఏరియా కమిటీ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి, డివిజన్ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయా కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు నిర్మించాలని, మిషన్ భగీరథ నీరు అందించాలని, ఇందిరమ్మ కాలనీ సమీపాన ప్రభుత్వ భూమిలో పేద ప్రజలు నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు రాష్ట్రంలో అగ్రగామి మార్కులను సాధించాలి

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి నియోజకవర్గం లోని పదవ తరగతి విద్యార్థులు అందరూ రాష్ట్రంలోనే అగ్రగామి మార్కులను సాధించి నియోజకవర్గ ప్రతిభను రాష్ట్రం నలుమూలల చాటాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పదోతరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధమైన విద్యార్థులకు తెలిపారు ఈ మేరకు నేటి నుండి పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం రావడంతో నియోజకవర్గం లోని చొప్పదండి రామడుగు గంగాధర బోయినపల్లి కొడిమ్యాల మల్యాల మండలాలలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు 100!! ఫలితాలను సాధించాలని సూచించారు పదవ తరగతి విద్యార్థి దశలో చాలా కీలకమైనదని అన్నారు విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చరిత్రకారులు అవుతారని అన్నారు ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సూచించిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు విద్యార్థులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఉజ్వల భవిష్యత్తు చెడిపోతుందని అన్నారు చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు విద్యారంగంలో అగ్రగామిగా నిలిస్తేనే ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని ప్రతి ఒక్కరు విద్యను ప్రోత్సహించాలని కోరారు తల్లిదండ్రుల సహకారం కూడా తప్పకుండా అందించాలని సూచించారు

# జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ మేరకు కొత్తపల్లి మండల పరిధిలోని బహుపేట గ్రామంలోని సరస్వతి విద్యా విహార్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మా జిల్లా కోశాధికారిగాజుల తిరుపతి దంపతులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు తమ పాఠశాలలోని పదోతరగతి విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరుకున్నారు ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు అనంతరం గాజుల తిరుపతి దంపతులను సాంప్రదాయ బద్ధంగా అమ్మవారి సన్నిధానంలో ఘనంగా సన్మానించారు అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం కాంగ్రెస్ నేతల సంబరాలు

చొప్పదండి ప్రభాతవార్త,



ఎస్సీ వర్గీకరణ కు ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం కుపాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి శంకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక సంజీవ్, పట్టణ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, సొమిడి శ్రీనివాస్, నేరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, ఎలుగు రాజేందర్, కల్లెపెల్లి అజయ్ బాబు,గుండేటి విజయ్,కోలాపూరి శ్రీకాంత్,నల్లాల అఖిల్ మరియు మండల నాయకులు,జిల్లా నాయకులు, మాజీ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్స్,మాజీ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు,కార్యకర్తలు అభిమానులు మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ బిల్లు కాంగ్రెస్ ఘనత

చొప్పదండి ప్రభాతవార్త,



బిసి రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ అన్నారు ఈ మేరకు 42 శాతం బిల్లును బీసీలకు ప్రవేశపెట్టడంతో బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు

# చొప్పదండి వార్త



# పన్నుల వసూలు వేగవంతం చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలు మరింత వేగవంతం చేయాలని మున్సిపల్ సిబ్బందికి పన్ను వసూళ్లపై నియమించిన ప్రత్యేక అధికారి శ్రీపాద రాజేశ్వర్ అన్నారు ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ నాగరాజు తో కలిసి మున్సిపల్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు 202425 సంవత్సరం మార్చి 31 తో ముగుస్తుందని 100!! ఇంటి పనులు నీటి పన్ను లైసెన్స్ ఫీజులు తదితర ఫీజులను వసూలు చేయాలని ఆదేశించారు పనులు చెల్లించని వారికి నీటిసరఫరా నిలిపివేస్తామని హెచ్చరించారు సకాలంలో పనులు చెల్లించని వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ మున్సిపల్ సిబ్బంది వార్డు అధికారులు పాల్గొన్నారు

# డిగ్రీ విద్యకోసం ఎస్సారార్ ప్రభుత్వ అటనామస్ కళాశాలలో చేరండి

గంగాధర..ప్రభాతవార్త



అత్యున్నత, నాణ్యమైన డిగ్రీ విద్య కోసం కరీంనగర్ లోని శ్రీ రాజ రాజేశ్వర ప్రభుత్వ అటనామస్ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో చేరండని అడ్మిషన్ల బృందం బాధ్యులు మరియు అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎం మల్లారెడ్డి గంగాధరలోని వివిధ జూనియర్ కళాశాలల్లోని ఇంటర్ విద్యార్థులను కోరారు. ఎస్సారార్ కళాశాల అడ్మిషన్ల బృందం డా. ఎం. మల్లారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు జి రాజేందర్, సిహెచ్ పూర్ణచందర్, జె నిఖిలేందర్ రెడ్డి లు గంగాధరలోని మండలంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సారార్ కళాశాల 68 సంవత్సరాల సుదీర్ఘ, ఘన చరిత్ర గలదని, ఖిన్యాక్ ఏఖి గ్రేడుతో పాటు అటనానుస్ హోదా కలిగిన అతిపెద్ద కళాశాలని తెలిపారు. కళాశాల 36 డిగ్రీ కోర్సులను, 11 పీజీ కోర్సులతో పాటు విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా వివిధ సర్టిఫికెట్ కోర్సులనందిస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందించే ఆధునిక డిగ్రీ కోర్సులైన బీఎస్సీ డాటా సైన్స్, బీఎస్సీ హానర్స్ బీసీఏ, బీకాం సీఏ, బిజినెస్ అనలిటిక్స్, బీకాం ఫైనాన్స్, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, క్రాప్ ప్రొడక్షన్, ఫిషరీస్, ఫుడ్ సైన్స్, బీఏ లను అందిస్తుందని పేర్కొన్నారు. విశాలమైన, డిజిటల్ తరగతి గదులు, అత్యాధునిక కంప్యూటర్, సైన్స్ ప్రయోగశాలలు, వర్చువల్, స్మార్ట్ బోర్డులు, సుదీర్ఘ బోధన మరియు పరిశోధన అనుభవం, డాక్టరేట్, నెట్, సెట్ అర్హత కలిగిన అధ్యాపకులు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన ఆటమైదానం, హాస్టల్ వసతి, ఇండోర్ స్టేడియం మొదలైనవి ఈ కళాశాల ప్రత్యేకతలని పేర్కొన్నారు. విద్యార్థులలో పుణ్యం పెంపొందించే టీఎస్కేసీ సేవా భావం పెంపొందించే ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, పరిశోధన వైపు ప్రోత్సహించే జిజ్ఞాస వంటి అనేక కార్యక్రమాలు చేపడతామని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల దోస్త్" వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ లో కళాశాలలో !! అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్ల ప్రచారాన్ని నిర్వహించిన అధ్యాపక బృందాన్ని ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కలువకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ నితిన్ పాఠక్, టి రాజయ్యలు, దోస్త్ సమన్వయకర్త డాక్టర్ ఆర్ రామకృష్ణలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బృందం సమన్వయకర్త డా. ఎం.మల్లారెడ్డి, జి రాజేందర్, సిహెచ్ పూర్ణచందర్, జె నిఖిలేందర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాలయం పునః నిర్మాణానికి శ్రీకారం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలో వేలాది సంవత్సరాల చరిత్ర కల్గిన చొప్పదండి సితరామచంద్రస్వామి ఆలయం పునః నిర్మాణానికి ఈ శ్రీరామనవమి తర్వాత శ్రీకారం చుడుతున్నట్లు ఆలయ అనువంశిక అర్చక కమిటి తేలిపింది...విశ్వావసు ఉగాది రోజు బాల ఆలయం నిర్మాణంకు భూమి పూజా చేస్తామన్నారు.సింహాచలం అర్చకులు త్యాగపలితం తో నిర్మితమై వందల సంవత్సరాల నుంచి పూజలు అందుకుంటున్న రామాలయం శిథిలావస్థకు చేరుకుంది... భవ్యమైన రామ మందిరం నిర్మాణం చోప్పదండి పట్టణానికి ఆద్యాత్మిక చింతన కలిగిన కోంతమందితో తాత్కాలిక కమిటి ఏర్పాటు చేస్తున్నట్లు పెర్కోన్నారు.రామాలయం విషయం లో కోందరు రాజికియ కోణంలో పనిగట్టుకోని....రాముడిని..రామభక్తులపై విమర్శలకు పాల్పడుతున్నారని విమర్శించారు... రామాలయం నిర్మాణం కోసం ఒక్క రూపాయి చందా వసూలు చేయలేదని...ప్రతి ఏటా కళ్యాణోత్సవం నిర్వహణ అన్నదానం కోసంభక్తులు చందాలు ఇచ్చారని....ప్రతి పైసకు లేక్కా ఉందన్నారు...అందులో మిగిలిన సోమ్ముతో ఆలయానికి భూమి కొనుగోలు చేశామని... శ్రీరామ నవమి తర్వాత పత్రిక ముఖంగా మిగులు నిధులు ప్రకటిస్తామని పెర్కోన్నారు.ఆలయం నిర్వహణ అనాదిగా అయ్యగార్ల చేతిలోనే ఉందని ...ఆలయంలోని శ్రీరాముడు ప్రపంచంలోని ప్రతి హిందువుకు సంబంధించిన ఆరాధ్యుడని వారు చేప్పారు.రాముడు అందరివాడు.శ్రీరామలయం పెరిట వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి కోందరు రాజకియాలకు పాల్పాడుతున్నారని ఆరోపించారు.ఆలయకమిటిల నిర్వహణ లో ఉన్న ఆలయానికి సంబంధించిఎవరికి వారు చందాలు వసూలు చేసె సంప్రదాయం మంచింది కాదన్నారు.పట్టణంలో వివిధ ఆలయాలకు కమిటీ ఉన్నాయని వాటికి కూడా ఏవరుపడితే వారు చందాలు వసూలు చేయవచ్చాని వారు ప్రశ్నించారు. రామాలయం రాజకియ అంశం కాదని....ధర్మ విషయం అన్నారు. కోందరి ప్రోద్బలంతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆలయ అర్చక నిర్వహణ కమిటీ హాజరుకాబోమని తేలిపారు. ఈ సమావేశం రామాలయ అనువంశిక అర్చక కమిటి సభ్యులు సింహాచలం జగన్ మోహన్ స్వామి సింహాచలం హరికృష్ణ స్వామి సింహాచలం ప్రభాకరచార్యులు సింహాచలం మురలిమేహన చార్యులు సింహాచలం నరేందర్ స్వామి సింహాచలం విశ్వ మేహన్ సింహాచలం విద్యాసాగర్ స్వామి సింహాచలం శ్రీనివాస్ సింహాచలం వినోద్ సింహాచలం వేంకటేశ్వర్లు సింహాచలం అనంత స్వామి సింహాచలం హరిన్ సింహాచలం ప్రణయ్ సింహాచలం నితిన్ తదితరులు పాల్గొన్నారు



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

ప్రబాత వార్త కోనరావుపేట:



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బి ఆర్ ఎస్ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. గురువారం కోనరావు పేట మండలం ధర్మారం లో పొట్లపల్లి రాజేశ్వరరావు వజ్రమ్మ స్మారకార్థం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే శారీరకంగా మానసికంగా దృడంగా ఉంటారని అన్నారు. క్రీడలు స్నేహాభావాన్ని, పెంపొందించి, శారీరక మానసిక ఆరోగ్యానికి అవసరమన్నారు, స్థానిక యువతతో క్రికెట్ ఆడి వారిలో క్రీడాస్ఫూర్తిని అలవర్చుకొని జీవితంలో ఎదగాలని ఆకాంక్షి ంచారు. మొదటి బహుమతి 20 వేలు, ద్వితీయ బహుమతి 10 వేలతో పాటు మెమెంటోలు అందజేస్తామని నిర్వాహకులు పాక్స్ డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పాక్స్ చైర్మన్లు బండ నర్సయ్య యాదవ్, సంకినేని రామ్మోహన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న, మాజీ జడ్పీటీసీ శ్రీకుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య,మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు గోపు పర్శరాములు, వంశీకృష్ణరావు, కేందే గంగాధర్, మాజీ ఎంపిటిసి బొడ్డు చంద్రయ్య, నాయకులు చేపూరి గంగాధర్,అక్కరాజు శ్రీనివాస్, బొజ్జ మల్లేశం, శివతేజరావు,,సిద్ధంశెట్టి శ్రీనివాస్, పొన్నం పర్శరాములుగౌడ్, వెలిశాల రవీందర్, శ్రీనివాస్,అన్నవేని దిలీప్,అసరి అంజయ్య, కొమ్ము ఎల్లయ్య, అతికం శ్రీనివాస్, గోపాల్ రావు,అసరి తిరుపతి, బొడ్డు దేవరాజు,

# వేములవాడ వార్త



## ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల హర్షం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

చందుర్తి ప్రభాతవార్త:



రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం పట్ల మాదిగ సంఘం నాయకులు గురువారం వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు, సంఘం సభ్యులు బొడ్డు రాములు, తాళ్లపల్లి ప్రభాకర్,గసికంటి ప్రభాకర్,పసుల ప్రణయ్, సుధాకర్, ఎలియా, సంపత్, శంకర్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు, మాదిగ కులాల చిరకాల వాంఛ నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం

కొనరావుపేట, ప్రభాతవార్త.

ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం చేసిన రాజీలేని పోరాటంతోనే తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ అన్నారు. మల్కపేటలో అంబేద్కర్ సంఘం నుంచి భారీ విజయోత్సవ ర్యాలీని గురువారం నిర్విహించారు. ఈ ర్యాలీ గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు కొనసాగింది. డప్పు చప్పులతో భారీ ర్యాలీ తీసి ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, స్వీట్స్ పంచుకొని సంబురాలు నిర్వహించుకున్నారు. మాదిగ అమరుల చిత్ర పటాలకు ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బాణ సంచా కాల్చి కార్యకర్తలు ఆనంద ఉత్సహాలతో దండోరా డప్పుల దరువులతో ఆట పాటలతో ఉత్సాహంగా, ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు బొర్ర దేవదాస్ మాదిగ, మండల



కార్యవర్గ సభ్యుడు ఎర్రోళ్ల చంద్రయ్య మాదిగ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజయ్య మాదిగ, కర్రోల్ల మోహన్ మాదిగ, కన్నం అంజయ్య మాదిగ, కన్నం బాలరాజు మాదిగ, బొర్ర రాజయ్య మాదిగ, కర్రోళ్ల దేవరాజు మాదిగ, అంబేద్కర్ సంఘం మహిళా విభాగం, కుల పెద్ద మనుషులు తదితరులున్నారు.

## నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో నమూనా ఎన్నికలు

చందుర్తి మార్చి 20 ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం



విద్యార్థులకు నమూనా ఎన్నికలు నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థులను ఎన్నికల్లో పోటీ చేయించి ఎన్నికల నిర్వాహణ కొరకు సిబ్బందిని నియమించారు. తదుపరి ఓటర్ స్లిప్ లను పంచి విద్యార్థులందరిచే ఓట్లు వేయించి, ఓట్లు లెక్కించి తుది ఫలితాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని నిజాయితీగా నిష్పక్షపాతంగా సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందన్నారు,ఇందుకోసం బాల్య దశలోనే విద్యార్థులకు ఎన్నికల పట్ల,ఓటింగ్ విధానం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు,తద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం పట్ల గౌరవం పెరుగుతుందన్నారు, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, ఓటు విలువ తెలుసుకొని సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకోవడానికి పాఠశాల దశలో నిర్వహించే నమూనా ఎలక్షన్స్ ఎంతో దోహదపడితాయాన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనిత, కర్ర శ్రీధర్, భానోత్ రాజు, సంపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకున్ని పరామర్శించిన చల్మెడ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మందాల శ్రీనివాస్ తండ్రి మందాల మల్లయ్య ఇటీవల మరణించగా, బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావు గురువారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేవయ్య, సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, రామ్మోహన్ రావు, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, సీనియర్ నాయకులు పర్శ రాములు, వంశీ, మల్లేష్, శ్రీనివాస్, ప్రతాప రెడ్డి, రత్నాకర్ తదితరులున్నారు.

## ముగిసిన శివ కల్యాణోత్సవాలు

### - రాజన్న క్షేత్రంలో ఘనంగా పూర్ణాహుతి

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రంలో గురువారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివకల్యాణోత్సవాలలో చివరి రోజు అర్చకులు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. శ్రీ స్వామి వారి త్రిశూల యాత్ర నిర్వహించి, ధర్మగుండంలో అవబృధ స్నానం గావించారు. రాత్రి ఏకాదశావరణములు, ఏకాంత సేవలో ఐదు రోజులపాటు జరిగిన శివ కల్యాణ ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలకై నిరుద్యోగ యువకుల బారులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుకు నిరుద్యోగ యువకులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ బారులు తీరుతున్నారు. పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వము నిరుద్యోగ యువత నుండి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జత చేయాల్సిండగా రెవెన్యూ కార్యాలయానికి యువకులు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకానికి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకునే అవకాశాలు ఉండడంతో, దరఖాస్తు చేసుకోవడానికి వచ్చే వారికి కార్యాలయంలో అధికారులు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ నెల 17 నుండి మొదలైన పథకం వచ్చేనెల 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ముందస్తుగానే యువకులు కుల ఆదాయ సర్టిఫికెట్లకై దరఖాస్తు చేసుకుంటున్నారు. దీంతో మండల కేంద్రంలోని జిరాక్స్ సెంటర్లు, మరోవైపు రెవెన్యూ కార్యాలయం యువకులతో కిటకిటలాడుతున్నాయి.

## సైన్స్ ల్యాబ్ పనుల నిర్మాణానికి భూమిపూజ

చందుర్తి మార్చి 20 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో సమగ్ర శిక్ష నిధుల ద్వారా మం జూరు అయిన పదమూడు లక్షల యాభై వేల రూపాయల సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీతారాణి భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దర్ర గోదావరి,స్పెషల్ ఆఫీసర్ నరేష్, మాజీ సర్పంచులు లింగంపల్లి సత్తయ్య, ఎనగంటి శంకర్,మాజీ ఉపసర్పంచ్ గసికంటి ప్రభాకర్, పూర్వ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కుసుంబ జనార్ధన్,పాఠశాల సలహా దారులు గడ్డం దేవయ్యా నాయకులు లాండే తిరుపతి, లాండే సత్తయ్య, కుసుంబ శేషాద్రి,అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీకాంత్. ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనరావుపేట నూతన తహశీల్దార్‌గా బి.వరలక్ష్మి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట నూతన తహశీల్దార్‌గ బి.వరలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేములవాడ ఆర్డీఓ ఆఫీస్ నుంచి కొనరావుపేటకు తహశీల్దార్‌గా ఆమె బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ వరలక్ష్మికి కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి సన్మానించి, పూలబొకేలు అందజేశారు.

# ఈనెల 23న భారీ సామూహిక గీతా పారాయణం

**- 5 వేల మంది భక్తుల మందితో భగవద్గీత విజయోత్సవ సభ**

**-గిన్నిస్ బుక్ ఆఫ్ వాల్ రికార్డ్ కోసం కృషి**

**-నిర్వాహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్**

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ ప్రచార సమితి, శ్రీసీతారామ సేవాసదన్ ల సంయుక్త ఆధ్వర్యంలో మంథనిలోని శివకిరణ్ గార్డెన్స్ లో ఈనెల 23న ఆదివారం భారీ ఎత్తున సామూహిక పారా యణ కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు కార్యక్రమ నిర్వహాక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథెన శ్రీనివాస్ తో కలిసి వొడ్నాల శ్రీనివాస్ బృందం గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో భగవద్గీత విజయోత్స వ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటి వరకు ఎక్కడ జరగని విధంగా వేదగడ్డగా నిలిచిన మంత్రపురిలో 665 రోజులపాటు నిరంతరాయంగా 665 ఇండ్లలో గీతా పారాయణాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈనెల 23న జరిగే కార్యక్రమంలో 5 వేల మంది భక్తులతో సామూహిక గీతా పారాయణాన్ని నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుగా ఈకార్యక్రమం ప్రపంచ రికార్డును సాధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రవచకులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా సిఎల్ విజయరాజం తో పాటు పలువురు వక్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులనుదేశించి ఉద్దేశించి ప్రసంగించేందుకు ఎనిమిది మంది స్వామీజీలు ప్రత్యేకంగా మంథని కి వస్తున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీ లక్ష్మీ మ్మనారాయణ ఆలయం నుంచి ఉదయం 8:30 గంటలకు శోభయాత్రను నిర్వహించిన అనంతరం శివ కిరణ్ గార్డెన్స్ లో భారీ సామూహిక గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేం దుకు తెలంగాణ రాష్ట్రంలోని 70 ప్రాంతాలకు చెందిన గీత పారాయణ భక్తులు హాజరవు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, వేడగోని రాజమోళి గౌడ్ పుప్పాల విక్రమ సింహారావు. కొండమేన అశోక్ కుమార్, బండారి సురేష్, ప్రాయాకర్ రావు కృష్ణమూర్తి, మాడిశెట్టి సత్యనారాయణ, మంథని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

### ఆర్డిఓ ఆర్ వి రాధా బాయి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



కొత్త ఓటర్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని 18 ఏళ్లు నిండినవారు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆర్డిఓ ఆర్ వి రాదా బాయి పిలుపునిచ్చారు. గురువారం ఆర్డీవో కార్యా లయంలో అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన ఓటర్ నమోదు కార్యక్రమం పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేవారు తప్పుల సవరణ చేసుకునేవారు డబుల్ ఓటర్ స్థల మార్పిడి చనిపోయిన వారి ఓటు తొలగింపుకు సంబంధించి ఫామ్ సిక్స్ సెవెన్ ఎయిట్ ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు గజబింకర్ రాజన్న ఎం శ్రీనివాస్ కోడం రమణ బి సంపత్ టి శేఖర్ అరకుల రమేష్ ఎంఎస్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## పదోవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేటి నుండి పదోవ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి వెళ్లాలని ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి మంచి గ్రేడ్ మార్కులతో పాస్ అవ్వాలని కోరారు ఉన్నత చదువులు చదివే విదంగా సాగి ఉత్తమ శ్రేనిలో ఉత్తీర్ణిత సాధించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శుభాకాంక్షలు తెలిపారు

## నూతన ఎమ్మార్వోకు సన్మానం

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలానికి నూతన ఎమ్మార్వోగా వచ్చిన ముక్తార్ పాషా ను గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లకావత్ రాములు,మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ లెంకల లక్ష ్మన్,మండల యువజన విభాగం అధ్యక్షులు బొంగు తిరుపతి, మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంతోష్ నాయక్,భూక్యా మదన్ లాల్,నాయకులు భూక్య సంతోష్ నాయక్,ప్రకాష్ నాయక్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.



## అకాల వర్షాలు కురవకుండా నాగలి పాతిన రైతులు

గొల్లపల్లి ప్రభాతవార్త :



వేసవి కాలంలో అకాల వర్షాలు కురిసి పంటలు నష్టపోకుండా ఉండాలంటూ రైతులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రైతులు గ్రామ శివారులో నాగలిని పాతారు.గొల్లపెల్లి మండలం లోత్తునూర్ గ్రామంలో వేసవి ఆరంభంలో అకాల వర్షాలు కురవకుండా గ్రామ రైతులు శివారు ప్రాంతంలో నాగలిని పాతారు. డప్పు చప్పుళ్ళతో వెళ్ళి ప్రత్యేక పూజలు చేసి నాగలి పాతారు.పంటలు చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురిసి పంట నష్టం జరగకుండా భూమిలో దున్నే నాగలిని ఆకాశం వైపు చూసేలా నాగలని ప్రతి ఏటా పాతడం వలన అకాల ర్షాలు పడకుండా ఉంటాయని చాలా సంవత్సరాల నుండి నాగలిని పాతడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కొప్పు తిరుపతి, మైదం తిరుపతి, గోళ్ల శ్రీనివాస్,చిరుత తిరుపతి అడగట్టు మొండయ్య,రాజయ్య, వెంకటేష్,సత్తయ్య,లక్షి మ్మనారాయణ,శంకరయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బలహీనవర్గాలను బాధించే బడ్జెట్

### బిఆర్ యస్ పి మండల అధ్యక్షుడు అవారి చందు

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్రం లోని బడుగు బలహీనవర్గాలను మోసం చేసే విధంగా ఉందని బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు అవారి చందు విమర్శించారు.ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ లో కేవలం 7!! మాత్రమే కేటాయించడం ప్రభుత్వానికి విద్య వ్యవస్థ పట్ల ఉన్న చిత్త శుద్ధి తెలుస్తుందన్నారు.అలాగే మహాలక్ష్మి మ్ర ద్వారా మహిళలకు 2500 రూ. ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం,చేయూత ద్వారా వృద్దులకు,వితంతులకు, బీడి కార్మికులకు 2వేల నుండి 4 వేలు పెంపుపై విద్యార్థినులకు ఉచిత స్కూటీలు,నిరుద్యోగ భృతి 4 వేలు,ఈ బడ్జెట్ లో ఊసే లేదని విమర్శించారు.కాంగ్రెస్ అంటేనే రైతులను దగా చేసే ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు.అంకెల గారడీ తప్ప ఆచరణ సాధ్యం కానీ విధంగా ఉందని ఎద్దేవా చేశారు.




## విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని బండారి అఖిల పరీక్ష ప్యాడ్లు, పెన్నులను గురువారం అందజేశారు. తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, ప్రస్తుతం ఉస్మానియా యూనివర్శిటీలో ఎంటెక్ చేయడమే కాకుండా ప్రైవేట్ ఉద్యోగంలో కొనసాగుతున్నానని, పాఠశాలపై ఉన్న మక్కువతోనే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేసిన బండారి అఖిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, స్కూల్ ఇన్‌ఛార్జి బి.మనోలత తదితరులున్నారు.

## ఏప్రిల్ 6న రక్తదాన శిబిరం

### విద్యార్థి యువత అధ్యక్షుడు కొండెల మారుతి

మంథని ప్రభావార్త:

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి శతజయంతి ఉత్సవాల



సందర్భంగా మంథనిలో ఏప్రిల్ 6న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి పేర్కొన్నారు గురువారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవ సందర్భంగా మంథని ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ రక్తదాన శిబిరంలో వాజపేయి అభిమానులు యువకులు హాజరై రక్తదానం చేయాలని ఆయన అన్నారు ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడినట్టు ఆయన తెలిపారు రక్తదాన శిబిరానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరుకానున్నారని ఆయన అన్నారు ఈ రక్తదాన శిబిరంలో సుమారు వందమంది యువకులు రక్తదానాన్ని చేరినట్లు ఆయన తెలిపారు రక్తదానం చేసేందుకు ఈనెల 31 లోగా విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి 9347590795, బోగోజు శ్రీనివాస్ 7396824016, సబ్బని సంతోష్, 7032469634, నార మల్ల కృష్ణ 9573900210,లను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సత్యం పాల్గొన్నారు.

## మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చందుర్తి,మార్చి 21: ప్రభాతవార్త:

మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష ్మణ్ డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ ఆధ్వర్యంలో ఎంఈఓ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష ్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నాం భోజన పథకం ప్రారంభించిన రోజు వంట చేయడానికి ఎవరు లేదని, సొంత డబ్బులతో వంట పాత్రలు సరుకులను కొనుగోలు చేసి నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వాలు మారిన మధ్యాహ్నాం భోజన కార్మికుల సమస్యలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సెంట్రలైజ్డ్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమ జెఏసి మండల అధ్యక్షుడిగా మల్లేశం

గొల్లపల్లి ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమ జెఏసి రాష్ట్ర కార్యదర్శి ఈదుల లక్ష్మణ్ కుమార్ ,రాష్ట్ర జయింట్ సెక్రటరీ గాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా లోత్తునూర్ గ్రామానికి చెందిన బిసగొని మల్లేశంగౌడ్, ఉపాధ్యక్షులుగా చిరుత రాజయ్య, కళాకారుల మండల అధ్యక్షునిగా బొంకూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి గంగారాం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన త్యాగధనులను గుర్తించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఎంతో మంది త్యాగధనులతోనే ఈ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. నియామకానికి సహకరించిన సభ్యులకు నమ్మకంతో నియమించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నక్క శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నూరమల్ల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు, గాజుల శ్రీనివాస్, గంటె శ్రీనివాస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మచ్చా పద్మ ,ఉపాధ్యక్షురాలు పొన్నం హేమలత, లక్కం కరుణ తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీపై యంత్ర పరికరాలకు మహిళా రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణ

ఏవో మహేష్

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలో సబ్సిడీ పై వ్యవసాయ, యంత్ర పరికరాలకు మహిళా రైతుల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కమల మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీ కరణ ఉప పథకం (ఎస్ఎంఏఎం) కింద మహిళా రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం జరుగుతుందని మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది, సన్న చిన్నకారు రైతులకు 40శాతం ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 50శాతం రాయితీ లభించును, మండల స్థాయిలో రాయితీపై అందించే యంత్ర పరికరాలు, బ్యాటరీ స్ప్రేయర్స్ 4, పవర్ స్ప్రేయర్స్ 4, రోట ఉన్నాయని మహిళా రైతులుమార్చి 25 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆసక్తి ఉన్న మహిళ రైతులు, మీ సమీపంలోని వ్యసాయాధికారి కార్యాలయంలో గాని, వ్యవసాయ విస్తరణ అధికారులను గానీ సంప్రదించాలని తెలిపారు.

# విద్యాసంస్థలలో డ్రగ్ రహిత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



విద్యార్థులకు డ్రగ్ రహిత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సీఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రం లోని వేదశ్రీ డిగ్రీ కాలేజీలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పానీయాల వల్ల కలిగే దుష్ప్రభావం గూర్చి వివరించాలని ప్రిన్సిపాల్ ఆంజనేయులు కు సూచించారు. జూన్ 26 లోపు డ్రగ్ రహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో అవగాహన వచ్చేలా ప్రతి ఉపాధ్యాయుడు ప్రయత్నం చేయాలని కోరారు. క్విజ్, వ్యాసరచన, ఉపన్యాసాల పోటీలు నిర్వహించాలని సూచించారు.

# పదవ తరగతి పరీక్షల కోసం పూర్తైన ఏర్పాట్లు

ధర్మపురి ప్రభాతవార్త:

నేటి నుండి పదవతరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండగా అందుకు సంబంధించి మండలంలోని వివిధ పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు నిర్వహించేందుకు నాలుగు సెంటర్లను ఏర్పాట్లు చేయగా 647 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 139 విద్యార్థులు పరీక్షకు హాజరవుతుండగా, బాలికల ఉన్నత పాఠశాల కేంద్రంలో 170 మంది, స్థానిక ఏ ప్రైవేట్ పాఠశాలలో 122 మంది, మగ్గిడిలోని మాడల్ పాఠ శాలలో 216 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ఎంఈఓ సీతాలక్ష్మి తెలిపారు.

# ఎంపీ ఈటెల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన నివా సంలో రామగుండం బిజెపి ఇన్ ఛార్జి కందుల సంధ్యారాణి పోచం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఎంపీ ఈటెల రాజేందర్ బీజేపీ బలోపేతానికి, తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు.

# మైనర్ బాలిక మృతికి కారణమైన వ్యక్తి రిమాండ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

మైనర్ బాలిక మృతికి కారణమైన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు ఎస్ఐ సిహెచ్ రవి కిరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలిక మృతికి కారణమైన అదే గ్రామానికి చెందినటువంటి బాస రాము , రంగదాముని పల్లెకు చెందిన ప్రణయ్ ఇద్దరు వ్యక్తులు ప్రేమ పేరుతో బాలికను వేధించగా అట్టి వేధింపులు తాళలేక మైనర్ బాలిక ఈ నెల 15 న పురుగుల మందు త్రాగగా గమనించిన మైనర్ బాలిక తల్లి చికిత్స కొరకు కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పెగడపల్లి ఎస్సై కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేసి బాస రాము ను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు ఎస్సై రవికిరణ్ తెలిపా రు.

# కేటీఆర్ సమావేశానికి తరలి రావాలి

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ఈనెల 23వ తేదీన ఆదివారం రోజు జరిగే బిఆర్ఎస్ పార్టీ సమావేశానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు రవి శంకర్ తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కల్యాణ మండపంలో మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు కరీంనగర్ లోని సత్యలక్ష్మి గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని అన్నారు. కేసీఆర్ పాలనలో చొప్పదండి నియోజకవర్గం సబ్బండ వర్గాల అభివృద్ధి ధ్యేయంగా వాటర్ హబ్ గా మార్చి మరో సీమాగా తయారు చేసుకున్నామని నేడు కాంగ్రెస్ పాలనలో కరువు సీమా గా మారిందని రైతులు నీళ్ల కోసం అలమటిస్తున్నారని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయక గద్దెనెక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించడానికి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షులు రాజేశం, యువజన విభాగం మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ షుకూర్, యూత్ పట్టణ అధ్యక్షులు మొగిలి రాకేష్, మాజీ సర్పంచులు గరిగంటి మల్లేశం, ఏగుర్ల తిరుపతి, మల్యాల నరేష్, బొడ్డు రమేష్, గ్రామ శాఖల అధ్యక్షులు ఆకునూరి మల్లయ్య, పరుశరాములు, సింగిల్ విండో డైరెక్టర్ ఆనందం, రైతుబంధు సమితి మాజీ జిల్లా సభ్యులు బండపల్లి అంజన్ కుమార్, పార్టీ ఉపాధ్యక్షులు గుండు హనుమయ్య, శరత్, ప్రభుదాస్, నాయకులు రాజేశం, వెంకటి, లక్ష్మణ్, రాజు, పోచయ్య, రాజ్పాల్, బోనగిరి లక్ష్మీ నరసయ్య, చాంద్ పాషా అరుణ్, చరణ్, బాబు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

# పేదలకు వరం సీఎంఆర్ఎఫ్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా బాధితులకు సీ ఏం అర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని పేదలకు వరం లాంటిదని తెలిపారు. ఎంతో మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. వెల్గటూర్ ,ఎండపల్లి మండలాలకు చెందిన 103 మంది లబ్ధిదారులకు రూ. 38.07 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ,మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, బీసీ సెల్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో ఆహ్లాదకర తరగతి గది ప్రారంభం

## -విద్యార్థుల కళ్ళల్లో అవధుల్లేని ఆనందం

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ఆహ్లాదకర ఆటపాటలు తరగతి గదిని ప్రధానోపాధ్యాయులు చందూరి



రాజిరెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన పాఠశాల గ్రాంట్ నుండి విద్యార్థుల సౌకర్యార్థం 32 కుర్చీలు బోధనోపకరణములు జంతువుల నమూనాలు పక్షులు క్రీడా సామాగ్రి ఫ్లాష్ కార్డులు చక్కటి వాతావరణాన్ని కల్పించడం జరిగిందని. ఆకర్షణీయమైన తరగతి గది పాఠశాల ఆవరణాన్ని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల వైపు ఆకర్షించే ఉద్దేశంతో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం రమాదేవి మాలతి ప్రశాంత్ నరేష్ కుమార్ కృష్ణారెడ్డి, శిరీష నిరంతరం కృషి చేస్తున్నామని, తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అమ్మ ఆదర్శ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రాల్లో బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్ర అసెంబ్లీ లో ఆమోదం పొందిన సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ ఆధ్వర్యంలో బుగ్గారం ప్రధాన కూడలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం టపాసులు.. బాణసంచాలు పేల్చి స్వీట్ పంపిణీ చేశారు కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలులు

**- కలెక్టర్ పమేలా సత్పతి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:




ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞాశాలులు అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో " కిట్స్ జెన్ - 25 క్రీడా సాంస్కృతిక ఉత్సవంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నిష్ణాతుల శ్రామికుల సేవ ఎంతో విలువైనదని, దేశమును అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుటకు వీరి సేవలు ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యముగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకున్నచో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ప్రజలు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం వహిస్తారని ఆమె అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంజనీరింగ్ కళాశాలలను నడపడం ఎంతో ప్రయాసలతో కూడి ఉన్నదని, మౌళిక సదుపాయాలు కల్పించడం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడి ఉన్నదని, అందువలన ఇంజనీరింగ్ విద్యార్థులు తమ భవిష్యత్తును ఛాలెంజింగ్ గా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. కళాశాలలో సేవా దృక్పథంతో నడుపుతున్నందున యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. ఉద్యోగంలో పని చేస్తున్న ప్రాజెక్టు ఇంజనీర్లకు ఒక ప్రాజెక్టు పట్ల విశేషమైన అవగాహన కలిగి ఉండి ఎటువంటి సమస్యనైనా సులభముగా పరిష్కరిస్తారని అన్నారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే వివిధ క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని, అదే విధంగా ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ వంటి ఆర్గనైజేషన్ లో చేరి దేశ సేవలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయకత్వ లక్షణాలను అలవరచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. కళాశాల చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు క్యాప్టెన్ వి. లక్ష్మికాంత రావు మాట్లాడుతూ క్రీడా, సాహిత్య, సాంస్కృతిక పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థికి న్యాయకత్వ లక్షణాలు వస్తాయని, నేషనల్ క్యాండిడేట్ క్రాప్స్ ఎన్.సి.సి లో పాల్గొని క్రమశిక్షణ కలిగిన దేశ పౌరుడిగా రూపొందాలని అన్నారు. కళాశాల సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించే ఉద్దేశ్యముతో ఈ కళాశాల ప్రారంభించబడినదని వివరించారు. కళాశాల నాక్ ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ ను సంపాదించిందని, ఇంతే కాకుండా అటానమస్ స్థాయిని పొందినదని వివరించారు. డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ వివిధ క్రీడా సాంస్కృతిక, సాంకేతిక పోటీలు జరుగుతున్నాయని, పోటీలలో వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థుల యొక్క పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని వికసింప చేసేందుకు సాంకేతిక ఉత్సవాలు తోడ్పడుతాయని వివరించారు. కళాశాల ట్రెజరర్ వి. ఇంద్రనీల్ మాట్లాడుతూ కళాశాల సాధించిన వివిధ విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. ఈశ్వరయ్య, కాకతీయ యూనివర్సిటి ప్రొఫెసర్ వి. సమిత, మాజీ ఎంపిపి సరోజన, డాక్టర్ శంషిత, డాక్టర్ సునీత, రాజు, అభిరామ్, సింధుజ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి.

# సజావుగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

**21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షల నిర్వహణ - రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా -పరీక్షల నిర్వహణపై రివ్యూ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలను నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సజావుగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా హైదరాబాద్ నుంచి పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపు సమయంలో తప్పనిసరిగా బందోబస్తు ఉండాలని, ఎక్కడ ఎటువంటి లీకేజీ లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షల షెడ్యూల్ ఉందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా సిబ్బంది, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షి ంచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 10వ పరీక్షలకు 7393 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అన్నారు. పరీక్షల నిర్వహించే సిబ్బంది, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్లకు శిక్షణ అందించామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్ యజమానులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :**

జగిత్యాల జిల్లాలోని హార్వెస్టర్ యజమానులతో అదనపు కలెక్టర్ బిఎస్ లత గురువారం సమావేశం నిర్వహించారుజిల్లాలో వరికోత సజావుగా జరిగేందుకు హార్వెస్టర్ యజమానులు రైతులు కింది జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు ఈ సమావేశంలో వరికోతల సందర్భంగా తీసుకో వాల్సి న జాగ్రత్తలు హార్వెస్టర్ సమర్థవంతమైన వినియోగం హార్వెస్టర్ ఆర్ పి యం పరిమితి వంటి కీలక అంశాలపై చర్చించారు హార్వెస్టర్ యజమానులకు పలు మార్గదర్శకాలను అందజేశారు ముఖ్యంగా అత్యుత్తమ ధాన్య నాణ్యత దిగుబడిని సాధించడానికి వరి పంట పూర్తిగా పరిపక్వమైన తర్వాత మాత్రమే కోయాలి అని పరిపక్వం కాని వరి కోత జరిపితే శిక్షార్హ చర్యలకు గురవ్వాల్సి ఉంటుందిఅని తెలిపారు హార్వెస్టర్ ఆర్ పి యం ను 1920 మధ్య ఉంచడం ద్వారా ధాన్యం నష్టం తగ్గి గింజల విరిగిపోవడం తగ్గుతుంది అధిక వేగం వల్ల ధాన్యం తీవ్రంగా దెబ్బతింటుంది ధాన్యం నష్టం పెరుగుతుంది రవాణా వ్యవసాయ శాఖ అధికారులు వ్యక్తిగతంగా పర్యవేక్షి ంచి ఏ రైతు కూడా పరిపక్వం కాని పంటను కోయకుండా చూడాలన్నారుఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా పౌరసరఫాల శాఖ అధికారి జిల్లా మేనేజర్ (పౌరసరఫరాల సంస్థ) ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు



# అర్బన్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలి

## రూరల్ ఏసిపి కార్యాలయం తనిఖీలో

## సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. డివిజన్ పరిధి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్ ఐపిఎస్ తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ప్రకారమే నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ మండలం బోర్నపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ద్వారా ప్రభుత్వం అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నదని తెలిపారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలను పక్కా భవనంలోకి మార్చే విషయాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ రాణి పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ మంచినీళ్ళ బావి వద్ద చత్రపతి శివాజీ యువసేన , గోగికార్ రాజు,మహేందర్ ఆధ్వర్యంలో గోగికార్ రాములు ,గుడికే శంకర్ గార్ల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,గోలిశ్రీనివాస్,ఆడువాల లక్ష్మణ్,సిపెల్లి రవీందర్ , మాజీ కౌన్సిలర్ లు పంబాల రామ్ కుమార్, పద్మావతి పవన్ , గోగికార్ సుధాకర్,చేట్పల్లి సుధాకర్,జగిత్యాల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బలమైన ఆహారం తీసుకోవాలి

జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా ఇండియా డెంటల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓల్డ్ హై స్కూల్ లో నిర్వహించిన ఉచిత దంతా శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ చూపుతారు అని అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తినే ఆహారాన్ని బట్టి ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది కనుక తీసుకునే ఆహారము ఆరోగ్యమైన ఆహారం తీసుకోవాలని ఆరోగ్యాన్ని బాగా కాపాడుకోవాలని సూచించారు తీపి పదార్థాలు చల్లని పదార్థాలు జంక్ ఫుడ్స్ బేకరీ ఫుడ్స తీసుకుంటే దంతాలు పాడైతాయని అదేవిధంగా విద్యార్థులు దంతాలు శుభ్రంగా ఉంచుకోవాలంటే రోజు రెండుసార్లు ఉదయం రాత్రికి తిన్న తర్వాత బ్రష్ చేయాలని విద్యాధికారి అన్నారు ఈ సందర్భంగా ఇండియా డెంటల్ అసోసియేషన్ బృందం ప్రభుత్వ పాఠశాలను ఎంచుకొని ఉచిత దంత పరీక్షలు చేసి బ్రేష్‌లు పేస్టులు అందించినందుకు వైద్యులకు ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి బ్రేష లు పేస్టులు అందజేశారుఈ కార్యక్రమంలో ఐడిఏ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు లక్ష్మి మ్మినారాయణ కోశాధికారి శ్రీనివాస్ రాష్ట్ర ప్రతినిధి శైలేందర్ రెడ్డి కళ్యాణ్ ప్రణీత్ సృజన సోమేశ్వర్ మమతారెడ్డి నందకిషోర్ రాజేందర్ రాజశేఖర్ నీలిమ రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## నేడు పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలో శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి మండల కేంద్రంలో ఉన్న జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలతో పాటు కూనారం గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాల సెంటర్లలో విద్యార్థిని విద్యార్థులు 261 ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలో చదివిన పదిమంది తోపాటు 271 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు విద్యార్థిని విద్యార్థులు తమ హాల్‌టికెట్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు పరీక్షా సెంటర్ కు విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందే చేరాలని సూచించారు విద్యార్థిని విద్యార్థులు భయాందోళన గురికాకుండా సక్రమంగా మాస్ కాపీ చేయకుండా పరీక్షలు రాయాలని సూచించారు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పరీక్షలురాసే సెంటర్లకు తమ పిల్లలను తీసుకురా వాలని సూచించారు సెంటర్ల విద్యార్థిని విద్యార్థులతో వచ్చిన తల్లిదండ్రులు సెంటర్లకు దూరంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ ఉన్నట్లు మండల విద్యాధికారి తెలిపారు.

## మహిళ రైతులకు రాయితీ పై పనిముట్లు

-- ఏడిఏ సునీత



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

వ్యవసాయ యాంత్రికరణ ఉప పథకము కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించుటకు ప్రభుత్వం నిశ్చయించినందున అర్హులైన మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు గూండా సునీత అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఈ యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తుందని అన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాల్లో మహిళా రైతులు బ్యాటరీ స్ప్రేయర్స్ - 32, పవర్ స్ప్రేయర్స్ - 32, రోటావేటర్స్ - 20, (డిస్క్ హారోస్/కల్టివేటర్స్/ఎంబి ప్లవ్/కేజ్ వీల్స్) - 22 పనిముట్లను రాయితీ పై ఇస్తారని అన్నారు. ఆసక్తి, అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తు పత్రముతో ఒక ఫోటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ తో పని చేయు యంత్రాలకు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి ఆయా మండల వ్యవసాయ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

## డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల పట్టణంలో గురువారం రోజున ఉదయం జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ జగిత్యాల ఆధ్వర్యములో జిల్లా అదనపు కలెక్టర్, జగిత్యాల అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి మీటింగ్ నిర్వహించారు ఈ సమావేశము లో ఎసి.సి./ఎస్.టి. అట్రాసిటి కేసులను జాప్యము లేకుండా త్వరగా పరిష్కరించి బాదితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎ.స్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లాలో ఎసి.సి./ఎస్.టి. అట్రాసిటి కేసుల నమోదు ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు బాధితులకు అందించవలసిన లబ్ది పై కమిటి సభ్యులు చర్చించారు ముఖ్యంగా జిల్లాలో ఎసి.సి./ఎస్.టి. అట్రాసిటి కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రతి సంవత్సరం అట్రాసిటి కేసులు పెరుగుతున్నాయని ఇట్టి కేసులపై అవగాహన సదస్సులు నిర్వహించినచో కొంతవరకు కేసులు పెరగకుండా కట్టడి చేయవచ్చని తెలిగియజేశారు గౌరవ కమిటీ సభ్యులు ఎస్ సి/ఎస్ టి లకు సంబందించిన భూములను వేరే ఇతర కులాలకు చెందినవారు కబ్జా చేయకుండా చూడాలని ఎస్ సి/ఎస్ టి అట్రాసిటీ కేసులను త్వరితంగా పరిష్కంచాలని కోరారు ప్రతి నెల జరిగే పౌర హక్కుల దినోత్సవంలో సంబందిత ఆర్.డి.ఒ., తహాశీల్దారు ఎస్.ఐ. మండల స్థాయి అధికారులు తప్పకుండ హాజరు కావాలని తెలియజేశారు ఈ సమావేశము నందు ఆర్డీవో జగిత్యాల ఆర్డీవో కోరుట్ల ఆర్డీవోమెట్ పల్లి డి ఎస్ పి జగిత్యాల డి ఎస్ పి మెట్పల్లి సి ఇ ఓ జెడ్ పి ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి శ్రీ కె.రాజ్ కుమార్ డి ఆర్ డి ఓ జగిత్యాల డి ఎం !! హెచ్ ఓ జగిత్యాల ఎస్.సి. / ఎస్.టి. అట్రాసిటి కమిటి సభ్యులు, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయము ఖాళీ స్థలములో వ్యాపారములు నిర్వహణ హక్కు సిల్డ్ టెండర్ కం బహిరంగ వేలం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణం వాణినగర్‌లో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఖాళీ స్థలం భూమి సర్వే నెంబర్ 171 నందు స్థలములో వివిధ వ్యాపారములు చేసకొనుటకు లీజుకు ఇచ్చుటకు గాను బహిరంగ వేలం 22032025 శనివారం రోజున ఉ 1100 గంటలకు సదరు దేవాలయ ప్రాంగణములో నిర్వహించబడుతుంది అని ఒక ప్రకటనలో తెలిపారు ఇట్టి షీల్డ్ టెండర్ కం బహిరంగ వేలములో పాల్గొని కింద షెడ్యూల్ లో తెలిపిన ధరావత్తు సొమ్ము కార్యనిర్వహణాధికారి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయము జగిత్యాల పేరు మీద డి.డిని లేదా నగదును వేలం జరుగు సమయములో శనివారం రోజున ఉదయం 1100 గంటల వరకు చెల్లించి పేరు నమోదు చేసుకొని వేలంలో పాల్గొనవచ్చును తెలిపారు. ఆ సమయములో మీ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు అడ్వాన్స్ తీసుకొని రావాలని ఇట్టి విషయములో బహిరంగ వేలము సమయములో ఎలాంటి వాదోపవాదములకు తావు లేదని తెలిపారుడిపాజిట్ సొమ్ము మూడు లక్షల రూపాయలుగా కాల పరిమితి ఒక సంవత్సరంలో నిర్ణయించారు పూర్తి వివరాలకు టవర్ సర్కిల్ కూరగాయలు మార్కెట్ లో గల శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర స్వామి దేవాలయంలో సంప్రదించాల్సిందిగా కోరారు

## దళిత బంధు నిధుల జాడేది

### జేడిఎస్ నేత వాసు వడ్లూరి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రెండో విడత దళిత బంధు నిధులపై బ్యాంకులో ఫ్రీజింగ్ ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేటి వరకు నిధుల పై ఫ్రీజింగ్ ఎత్తివేయలేదని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ.... దళిత బంధు కొటేషన్ల పేరిట గతంలో దళారులు కోట్లు దండుకున్నారని, దళారీ వ్యవస్థ లేకుండా ఆ నిధులు నేరుగా వారి ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా నిధులపై వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి దళితుల జీవితాల్లో వెలుగు నింపాలన్నారు. ఏదో ఒక ఎన్నికల పేరిట ప్రభుత్వం నిధుల ఫ్రీజింగ్ ఎత్తివేసే విషయంలో కావాలనే కాలయాపన చేస్తున్నట్టు అనిపిస్తుందన్నారు. నియోజకవర్గంలోని దళితులు మనోవేదనకు గురవుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందించే బాధ్యత ప్రభుత్వానిదే

వీర్నపల్లి ప్రభాత వార్త :



మండల కేంద్రంలో గురువారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్ మాట్లాడుతూరైతుల పక్షాన ఆలోచించి వారికి అండగా ఈ ప్రజా ప్రభుత్వం వుందన్నారుగత 10 సంవత్సరాల కాలంలో సిరిసిల్ల ప్రాంత రైతులకు అన్యాయం జరుగుతూనే వున్న పట్టించుకున్న పాపన పోలేదు వీర్నపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వారి ఉనికి కాపాడుకోవడం కోసం కష్టపడుతున్నారు.త్వరిగతిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తుందన్నారు స్టానికి ఎంఎల్ఏ కేటీఆర్ గారు ఎందుకు దీనిపై చొరవ చూపడం లేదని అన్నారు స్థానిక ఎంఎల్ఏ కు బాధ్యత లేదా ప్రభుత్వాలు ఏవైనా వుండొచ్చు స్థానిక నేత గా మీకు రైతుల పై చిత్తశుద్ధి ఎందుకు లేదు అని మాట్లాడారు ఎత్తిపోతల పథకం ద్వారా 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేయలేక ఇక్కడి మెట్ట ప్రాంతం రైతుల పంట పొలాలు ఎండబెట్టారు.కేటీఆర్ స్వంత జిల్లా అయిన సిద్దిపేట ప్రాంతానికి వెళ్ళే 11, 12 వ ప్యాకేజీ నీ త్వరితగతిన పూర్తి చేసి సిద్ధిపేట ప్రాంతానికి మద్దిమల్ల రాయిని చెరువు నీళ్లను తరలించారని 11, 12 వ ప్యాకేజీ ల ద్వారా గజ్వేల్ లోని ఎర్రవెల్లి ఫాం హౌస్ లోని వారి స్వంత వందలాది ఎకరాల భూములకు నీటిని తరలించుకుపోయారని కేసీఆర్ ఉన్న 200 ఎకరాలకు మన నీటిని తరలించారని కానీ 9వ ప్యాకేజీ మన సిరిసిల్ల ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే రాయిని చెరువు పైప్ లైన్ లిఫ్ట్ పనులను విస్మరించడం బాధ కరం అన్నారు.9వ ప్యాకేజీ పనులను పూర్తిచేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పై వుందన్నారు.ప్రభుత్వ పెద్దల దృష్టికి రాయిని చెరువు సమస్యను తీసుకువెళ్ళి త్వరితగతిన పూర్తిచేయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే గౌ" ముఖ్యమంత్రి 2 లక్షల రైతు రుణమాఫీ చేశారని గుర్తుచేశారు.రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాల కాలంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి కేటీఆర్ వీర్నపల్లి మండలానికి చేసింది ఏమి లేదని మండలంలో చెరువు ల పూడిక మారమ్మత్తుల పేరుతో ప్రజా ధనం వృధా అయ్యింది తప్ప రైతులకు సాగునీరు అందించలేదని ప్రస్తుతం స్థానిక మండల నాయకులు రైతులపై సవతి ప్రేమ చూపిస్తున్నారని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్,మాజీ సర్పంచ్ పాటి దినకర్, మార్కెట్ కమిటి డైరెక్టర్స్ మదన్, నక్క శ్రీనివాస్, నాయకులు భూక్యా సంతోష్, దేశరాజ్ కుమార్, తుడుం రవీందర్, లక్కం బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాసవి క్లబ్ నీటి ట్యాంక్ వితరణ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థుల్లో విద్యా విలువలు పెంపొందించి, మంచి పౌరులుగా దేశానికి అందించడానికి వాసవి క్లబ్ కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, స్టడీ మెటీరియల్స్ అందించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడంలో వాసవి క్లబ్ ముందుంటుందని వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ అన్నారు. వాసవి క్లబ్ జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు చేపడుతుందని వాసవి క్లబ్ గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్ అన్నారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్వర్గీయ మద్ది రాజశేఖరం జ్ఞాపకార్థం వారి కుమారులు మద్ది రవికుమార్, మద్ది శివప్రసాద్ లు నీటి ట్యాంక్ ను పాఠశాలకు అందించారు. జై హనుమాన్ బ్రిక్స్ అధిపతి పొనగంటి మధు నీటి ట్యాంక్ కొరకు సిమెంట్ గద్దె నిర్మాణానికి సహకరించారు. పాఠశాల ఉపాధ్యాయులు వాసవి క్లబ్ నిర్వాహకులకు, జై హనుమాన్ బ్రిక్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి జివి సతీష్, కోశాధికారి రేణుకుంట రాజు, ఉపాధ్యాయులు వి. రాజేందర్, బి. ఐలయ్య, ఆర్. స్వామి, మర్రి అవినాష్ పాల్గొన్నారు.



# రైతులు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలి

### విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాస్ గౌడ్

### గట్టుదుద్దనపల్లిలో పొలం బాట కార్యక్రమం..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రైతులు వ్యవసాయ విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవడం వల్ల రైతులకు లాభదాయకమని విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మానకొండూరు మండల పరిధిలోని గట్టుదుద్దనపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో పొలం బాట



కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ ఏడిఈ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.. రైతులు విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకుంటే మోటర్లు కాలిపోకుండా ఉంటాయని, కరెంట్ ఆదా అవుతుందని తెలిపారు. రైతులు విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు సొంతగా మరమ్మత్తులు చేపట్టవద్దని సూచించారు. రైతులు తమ వ్యవసాయ మోటార్లకు తప్పనిసరిగా అధికారికంగా అనుమతి తీసుకోవాలన్నారు. అక్రమంగా విద్యుత్ ను వినియోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. వ్యవసాయ క్షేత్రాలలో లూజ్ వైర్లు ఉన్నట్లయితే ఆ గ్రామ విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేయాలన్నారు. విద్యుత్ సమస్యలపై అధికారులు సిబ్బంది స్పందించకుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు రైతులు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ముందుగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది వ్యవసాయ క్షేత్రాలలో రైతులతో కలిసి పర్యటించి రైతు సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చెంజర్ల ఏఈ లక్ష్మణ్, విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ లో అచీవర్స్ విద్యార్థుల ప్రతిభ

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన ఎస్.ఆర్.ఎఫ్ రాష్ట్రస్థాయి అవార్డుల కార్యక్రమంలో కరీంనగర్ అచివర్స్ స్కూల్ కి చెందిన పి .శ్రీనిధి ఏడవ తరగతి ,ఎన్ .కార్తికేయ నాలుగవ తరగతి అవార్డులు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను అతిథులు , పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి ,పాఠశాల సిబ్బంది, తల్లి దండ్రులు అభినందించారు.



# ఘనంగా పోచమ్మ బోనాలు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త మార్చి20:*

మండలంలోని రామకృష్ణకాలనీ గ్రామంలో శ్రీ మల్లిఖార్జున స్వామి వారి పట్నాల్లో భాగంగా గురువారం ఉదయం యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మబోనాలు నిర్వహించారు. గ్రామంలోని కులస్తులు ఇంటికో బోనంతో ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. డీజే, డప్పుల మోతల్లో యువత, మహిళలు ఆటాపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి నామస్మరణలతో మార్మోగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పోలం అంజి యాదవ్, సంఘం అధ్యక్షుడు ఆవుల ఓదేలు, సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### మండల వ్యాప్తంగా పరీక్ష

### రాయనున్న 256 మందివిద్యార్థులు విద్యాధికారి వి పావని

*చిగురు మామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలంలో శుక్రవారం రోజు నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు విద్యాధికారి వి పావని గురువారం రోజున తెలిపారు. వీరు మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిగురుమామిడి పరీక్షా కేంద్రంలో 119



మంది విద్యార్థులు అదేవిధంగా, ఇందుర్తి పరీక్షా కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా 137 మంది విద్యార్థులు హాజరవుతారని, పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలు చిగురు మామిడి పోలీస్ స్టేషన్లో భద్రపరిచారని, పరీక్ష ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళన చెందకుండా పరీక్షలు రాయాలని, విద్యార్థులంతా 9 గంటల వరకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మండల విద్యాధికారివి పావని తెలిపారు. మండలం లోని రెండు పరీక్ష కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రభుత్వామోధిత పాఠశాలలకు చెందిన 256 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్న దృష్ట్యా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షలు సజావుగా జరగడం లో ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్లో పిచ్చుకల దినోత్సవం

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో గురువారం రోజున నిర్వహించిన ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించిన్నట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. ఈ సందర్భంగాసైన్స్ బోధన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు పిచ్చుకల సంఖ్య



గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను వివరించారు. ప్రకృతిలోని ప్రతి జీవి యొక్క ఆవశ్యకతను తెలియపరుస్తూ ఒక జీవి మరొక జీవి పై ఆధారపడవలసి ఉంటుందని ఆహార సమతుల్యత నియమాన్ని గూర్చి వివరించారు. ఈ వేసవికాలంలో మూగజీవాలన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని అందుకు గాను విద్యార్థులందరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు, ఆహార పదార్థాలను పక్షుల కోసం ఉంచవలసిందిగా కోరారు.విద్యార్థులు వివిధ రకాల పక్షుల యొక్క గూళ్లను సేకరించి, పిచ్చుకలకు. పక్షులకు అవసరమైన వాటర్ ఫీడర్ లను తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులు వేసిన నాటకాలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులందరినీ ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి.పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, అధ్యాపక బృందం బహుమతులను అందజేశారు.

# మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

*మానకొండూర్,ప్రభాతవార్త :*

మానకొండూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ పాముల రమణ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. స్వీట్లు పంపిణీ చేపట్టి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాముల రమణ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం నేడు ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలకపల్లి పౌల్, రోడ్డ అంజి, కొండ్ర వెంకటస్వామి, రామగిరి సుమన్, రేణిగుంట రాములు, పుల్లూరి శ్రీనివాస్, కనకం అనిల్, మోదంపల్లి బాబు, పాల్గొన్నారు



# కిన్నెర మల్లయ్య నేత్రాలు సజీవం...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంశాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందారు.కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసారు.తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు. అనిల్ చేసిన ఈ గొప్ప కార్యక్రమం అవయవ దానం స్ఫూర్తి ని కలిగిస్తుందని గ్రామస్తులు అభినందించారు.గురువారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రస్తుతం అనిల్ బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గా వ్యవహారిస్తున్నారు.

# కేంబ్రిడ్జ్ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం..

*మానకొండూర్, ప్రభాత వార్త:*

మానకొండూర్ మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు తమ పాఠశాలలో గడిపిన మధుర



క్షణాలను విద్య బుద్ధులను అందించిన టీచర్లను గుర్తు చేసుకున్నారు. చిన్నతనం నుండి ఏడవ తరగతి వరకు జరిగిన సన్నివేశాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో కేరింతలతో పాఠశాల ఆవరణమంతా మార్మోగింది. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంత చదివినా, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తల్లిదండ్రుల పట్ల మర్యాదను కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ గొప్ప స్థాయిలో ఉద్యోగాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, గీత, చందన, సుధా, సువర్ణ, మోనిక,బీ.శైలజ, నర్మద, రుచిత, రోజా, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదోవ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి..

### వెల్ది హెచ్ఎం రాపెల్లి శ్రీనివాస్..

*మానకొండూర్,ప్రభాతవా ర్త :*

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు టెన్ జిపి ఏ, తో పాటు వంద శాతం ఉత్తీర్ణ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వెల్ది పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ తెలిపా రు. గురువారం మండల పరిధిలో వెల్ది గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హాల్ టికెట్లను పాఠశాల చైర్ పర్సన్ పాముల సౌజన్య, హెచ్ఎం శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయంలో భయానికి లోని కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, అంజయ్య, వనజ, సురేఖ, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, మజహార్, శంకరమ్మ, శ్రీనివాస్, రజిత, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.



## పది పరీక్షలకు సర్వం సిద్ధం...

### మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు..

### ఎంఈఓ మధుసూదన చారి..

మానకొండూర్, ప్రభాతవార్త:

నేటి నుండి జరగనున్న పదవ తరగతి పరీక్ష లకు మండలంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ మధుసూదనా చారి గురువారం



తెలిపారు. 202526 సంవత్సర పదవ తరగతి పరీక్షకు మండలంలో మానకొండూరు బాలుర 217, పోచంపల్లి మోడల్ స్కూల్ 176, కొండపలకల లో 100 మంది, మూడు పరీక్ష కేంద్రాలలో 493 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని తెలిపారు.

## పీడర్ కాలువల ధ్వంసంపై నీటిపారుదల శాఖ

### ఇ ఇ కి ఫిర్యాదు రియల్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్

### మోరె గణేష్ యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి ఆందోళ

శంకరపట్నం, ప్రభాతవా

శ్తంకరపట్నం మండలం మొలంగూరు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 746ను ఆనుకుని ఉన్న 3ఎల్ కెనాల్ కాలువకు సంబంధించిన పీడర్ కాలువలను కొందరు రియల్టర్లు తమ స్వార్థం కోసం ధ్వంసం చేశారని మోరె గణేష్ యువజన సమితి రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్ ఆరోపిం



చారు. సర్వే నెంబర్లు 753, 754, 755, 756 మరియు ఇతర సర్వే నెంబర్లలోని దళితుల ప్రభుత్వ సీలింగ్ భూములకు సాగునీరు అందించే ఈ కాలువలను రియల్టర్లు ధ్వంసం చేశారని ఆయన తెలిపారు.అంతేకాకుండా, సర్వే నెంబర్ 746ను ఆనుకుని జాతీయ రహదారి పక్కన ఉన్న కాలువను కూడా అక్రమంగా పూర్తిగా పూడ్చివేశారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేశారు. దాదాపు 45 సంవత్సరాలుగా నిరుపేద ఎస్సీ, బీసీ, దళితులు ప్రభుత్వ సీలింగ్ భూములకు ఈ పీడర్ కాలువల ద్వారా సాగునీరు పొంది పంటలు పండించుకుంటున్నారని గణేష్ తెలిపారు. అయితే, కాలువలు ధ్వంసం కావడంతో సాగునీరు అందక భూములు బీడు భూములుగా మారాయని, దీంతో నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే భౌతిక తనిఖీ నిర్వహించి, సంబంధిత రియల్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ధ్వంసమైన కాలువలను పునరుద్ధరించి నిరుపేద రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో దశలవారీగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అధికారులు స్పందించకపోతే ఏప్రిల్ మొదటి వారంలో సంబంధిత పీడర్ కాలువల వద్ద సీలింగ్ భూములలో నిరాహార దీక్షలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

## ఆన్లైన్ గేమ్స్ కుటుంబాలను కబళిస్తాయి

### ఎస్సై కొత్తపల్లి రవి

శంకరపట్నం, ప్రభాతవా

ఆన్లైన్ గేమ్స్ వలన కుటుంబాలను కబళిస్తాయని స్థానిక ఎస్సై కొత్తపల్లి రవి అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, రమ్మీ సర్కిల్, ఆన్లైన్ కార్డ్ గేమ్స్ జోలికి వెళ్లొద్దన్నారు. అలాగే మంచిగా మాట్లాడి ఆకర్షించే ఆఫర్లతో వల వేసి సర్వం దోచేస్తారు.మొదట లాభాలు చూపించి గేమ్కు బానిసల్ని చేస్తారు.మీ అత్యాశను ఆసరాగా చేసుకొని ఖాతా ఖాళీ చేస్తారని జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆన్లైన్ గేమ్స్కు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదన్నారు.జీవితాల్ని నాశనం చేసే ఇలాంటి యాప్పు డౌన్లోన్ చేయొద్దు అని యువత జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపారు.



## కొదురుపాకలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి స్పెషల్ డ్రైవ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత ఆధ్వర్యంలో స్కానింగ్ సెంటర్ల స్పెషల్ డ్రైవ్ లో సందర్శించి పరిశీలించారు. ఇందులో భాగంగా బోయినిపల్లి మండలం కొదురుపాక లో గల బుచ్చయ్య, చంద్రమౌళి మెమోరియల్ ట్రస్ట్ కంటి పరీక్షల సొసైటీ హాస్పిటల్ జిల్లా ఇంచార్జీ పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సంపత్ కుమార్ తనిఖీ టీం తో తనిఖీ చేసి కంటి పరీక్షల ఏ స్కాన్, బి స్కాన్ వివరములు ప్రతి నెల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి నివేదిక పంపించవలసిందిగా సూచించారు. హాస్పిటల్ నిర్వహణ, డాక్టర్ల వివరాలు, స్కానింగ్ సర్టిఫికెట్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఏమో రాజ్ కుమార్, హెచ్ఈ బాలయ్య, డిఈవో మహేష్ పాల్గొన్నారు.



## సంపూర్ణ సురక్ష కేంద్ర హెచ్ఐవిఎయిడ్స్, లైంగిక సంక్రమణ పై సెమినార్

కమలాపూర్, ప్రభాత వార్త:

సంపూర్ణ సురక్ష కేంద్ర, టీబి హాస్పిటల్ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవి/ఎయిడ్స్, లైంగిక సంక్రమణ పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం హెచ్ఐవి/ఎయిడ్స్, హెపటైటిస్ బి, సి, టీబి, ఇతర లైంగిక సంక్రమణల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రభుత్వ ఛాతీ, టిబి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పంతం సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ ఇక్బాల్ పాషా మాట్లాడుతూ ఎవరైతే హెచ్ఐవి బారిన పడే అవకాశాలు ఉన్నటువంటి వారు ఉన్నారో వారిని హెచ్ఐవి బారిన పడకుండా నెగిటివ్ ను నెగిటివ్ గా ఉంచడమే సంపూర్ణ సురక్ష కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో సంపూర్ణ సురక్ష కేంద్రం సాధించినటువంటి ప్రోగ్రెస్ రిపోర్టు ఎలా ఉందో అలాగే అందరూ కూడా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో హెచ్ఐవి స్క్రీనింగ్ ఎక్కువగా పెంచాలని చెప్పారు. టిబి హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పరీక్షలు నిర్వహించి వారు పాజిటివ్ గా ఉన్నట్లయితే ఐసీటీసీ సెంటర్ కు పంపించి ఏఆర్టి సెంటర్ లో లింకు చేయాలని, నెగిటివ్ గా ఉన్నట్లయితే వారిని సంపూర్ణ సురక్ష కేంద్రంలో నమోదు చేయించాలని తెలియపరిచారు. రుద్రమదేవి మహిళా మండలి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఈశ్వర్ హెచ్ఐవి/ఎయిడ్స్, దాని కారణాలు, లక్షణాలు, నివారణ పద్ధతులపై ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ రోహిత్, హెచ్ఈఓ రవీందర్, ఎంపిహెచ్ఎస్ వెంకట రమణారెడ్డి, హెడ్ నర్స్ జ్యోతి, టీబీ ఈ మోడల్ పర్సన్ ప్రభాకర్, ఐసిటిసి కౌన్సిలర్ రాపర్తి సురేష్, సంపూర్ణ సురక్ష కేంద్రం ఔట్రిచ్ వర్కర్ సరిత, రాజేంద్రప్రసాద్, మండలంలోని అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్స్, ఆశ వర్కర్లు, అంగన్‌వాడి టీచర్స్, ఎంఎల్ హెచ్‌పి లు పాల్గొన్నారు.




## ఘనంగా ఈటల రాజేందర్ పుట్టిన రోజు వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

మాజీ మంత్రి, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



జన్మదిన వేడుకలో భాగంగా కమలాపూర్ బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఈటల అభిమానులు కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కట్కూరి అశోక్ రెడ్డి, తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, బండి కోటేశ్వర్, వలిగే సాంబరావు, మోటం రమేష్ బాబు, మోటం అశోక్, మంద అశోక్, శనిగరపు సంపత్, తోట జయశంకర్, వారికోలు రాజేందర్, రాజు, మహేందర్, భిక్షపతి, రాజేశ్వర్ రావు, సంజీవ్, రత్నం, ఆనందం, సాయి, ప్రతాప్, చైతన్య, సురేష్, రాజేష్, అనిల్, సుభాష్, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ను అభినందించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేసి మొదటి స్థానం సాధించిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, మున్సిపల్ సిబ్బందిని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు గురువారం ఫోన్ చేసి అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మరో రికార్డు అని తెలిపారు. ఇదే పంథాను పథకాల అమలు, సంక్షేమ పథకాల్లో కొనసాగించాలని కోరారు. ఆస్తి పన్ను వసూలు విషయంలో జమ్మికుంటకు మొదటి స్థానం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీతనంగా ఉంటూ మరింత భాధ్యతగా ఉండాలని కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. దాని కోసం ఇప్పటి నుండే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

## ఈనెల 25న జమ్మికుంట అంగడి వేలం పాట

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణ అంగడి వేలం పాట గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అధ్యక్షతన పశువుల వారం అంగడి, తై బజారు ఫీజులు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో ఎవరూ వేలం పాట పాడనందున, తిరిగి ఈనెల 25 మంగళవారం ఉదయం 11:30 గంటలకు వేలం పాట నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు వేలంలో పాల్గొనదలచిన వారు కమిషనర్ పురపాలక సంఘం జమ్మికుంట పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి రెండు లక్షల రూపాయల డిపాజిట్ డిడి రూపకముగా ఈనెల 24న సాయంత్రం నాలుగు గంటల లోగా కార్యాలయంలోని పౌర సేవా కేంద్రంలో అందజేయాలని తెలిపారు. అదే విధంగా రెండు లక్షల రూపాయల సాల్వే వెన్సి సర్టిఫికెట్, నో డ్యూ సర్టిఫికెట్లు డిడి తో పాటు జతపరచాలని ఆయన తెలిపారు.

## 50 శాతం రాయితీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

### -- మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా మండల స్థాయిలో జమ్మికుంట మండలంలోని మహిళా రైతులకు లక్ష రూపాయల లోపు విలువ గల వ్యవసాయ పనిముట్ల అందుబాటులో ఉన్నాయని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఎండి. ఖాదర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. 1. బ్యాటరీ స్ప్రేయర్స్ 2. పవర్ స్ప్రేయర్స్ 3. రోటోవాటర్స్ 4. ఎంబి ప్లవ్/కల్టీవేటర్స్/కేజ్ వీల్స్ ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు పత్రం, భూమి పాసుబుక్, ఆధార్, ట్రాక్టర్ ఆర్‌సి (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు) పత్రాలు సమర్పించాలని అన్నారు. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.